



## మార్చి 1 నుంచి పులుల గణన

నాలుగేళ్లకు ఒకసారి జరిగే పులుల గణన నాగార్జునసాగర్, శ్రీశైలం టైగర్ రిజర్వు ఫారెస్టులో ఇప్పటికే ప్రారంభమైనది. ప్రకాశం, నెల్లూరు, తిరుపతి జిల్లాల పరిధిలోని నల్లమల, శేషాచలం టైగర్ కారిడార్ ప్రాంతాల్లో మార్చి 1 నుంచి జరగనుంది. 45 రోజులపాటు జరిగే పులుల గణన కోసం ఇప్పటికే రాష్ట్రవ్యాప్తంగా సీసీ కెమెరాలను అటవీశాఖ సిద్ధం చేసింది. పులులను ఎలా లెక్కించాలో నెల్లూరు జిల్లా అటవీ సిబ్బందికి ఫిబ్రవరిలో నిపుణుల ద్వారా శిక్షణ ఇవ్వనున్నారు.

### 1.5 లక్షల హెక్టార్లలో

# టైగర్ కారిడార్

- 4 రేంజ్‌ల పరిధిలో ఏర్పాటుకు కేంద్రం ఓకే
- శేషాచలం కారిడార్‌లోకి విలీనం
- వచ్చే నెలలో పులుల గణనపై శిక్షణ

నెల్లూరు (వెంకటేశ్వరపురం), జనవరి 25 (ఆంధ్రజ్యోతి) : జిల్లాలోని 4 అటవీ రేంజ్‌ల పరిధిలోని 1.5 లక్షల హెక్టార్ల అటవీ ప్రాంతాన్ని టైగర్ కారిడార్‌గా గుర్తిస్తూ కేంద్ర ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. ఈ అటవీ ప్రాంతాన్ని శేషాచలం టైగర్ కారిడార్‌లో విలీనం కూడా చేసింది. రాపూరు, ఉదయగిరి, ఆత్మకూరు, వెంకటగిరి రేంజ్‌ల పరిధిలోని అటవీ ప్రాంతాన్ని శేషాచలం టైగర్ కారిడార్‌గా పిలవనున్నట్లు రాష్ట్ర అటవీ టైగర్ జోన్ అధికారులు తెలిపారు. కాగా, ఈ ప్రాంతంలో అటవీశాఖ అధికారులు కొన్ని ప్రత్యేక కార్యచరణ అమలు చేయల్సి ఉంటుంది. ప్రదానంగా సీసీ కెమెరాలను విస్తృతంగా అమర్చాల్సి ఉంటుంది. పెద్దపులుల కదలికలు ఉన్న ప్రాంతాల్లో జింకలు, కణుజులను ఎక్కువగా పెంచాలి. మంచినీటి తొట్టెలను ఏర్పాటు చేయడంతోపాటు పెద్దపులులు పెరిగే ప్రాంతాల్లో చెట్లను నరకకుండా చర్యలు చేపట్టాలి. అటవీశాఖ అధికారులు తరచూ క్యాంపులను ఏర్పాటు చేసి టైగర్ కారిడార్‌లో తీసుకోవాల్సిన చర్యలపై సిబ్బందికి అవగాహన కల్పించాల్సి ఉంటుంది. అదేవిధంగా చుట్టు పక్కల గ్రామాల ప్రజలను అప్రమత్తం చేస్తూ అడవిలోకి వెళ్లకుండా జాగ్రత్తలు తీసుకోవాలి. పులులు ఉన్నట్లు హెచ్చరిక బోర్డులనూ ఏర్పాటు చేయల్సి ఉంటుంది.



ఆత్మకూరు అటవీ ప్రాంతంలో గుర్తించిన పెద్దపులి పాదముద్రలు

**• జిల్లాలో 2 పులుల గుర్తింపు**

ఆత్మకూరు రేంజ్ పరిధిలో ఇప్పటికే రెండు పులులను అటవీ శాఖ గుర్తించింది. గత సంవత్సరం మర్రిపాడు మండలం కదిరినాయుడిపల్లి ప్రాంతంలో పులిని కారు ఢీకొన్న ఘటనతో అప్రమత్తమైన అటవీ అధికారులు అనేక చోట్ల సీసీ కెమెరాలను ఏర్పాటు చేశారు. దీంతో ఆత్మకూరు, ఉదయగిరి రాపూరు రేంజ్‌ల పరిధిలో మగ, ఆడ పులుల పాదముద్రలను గర్తించారు.

**ప్రత్యేక కార్యచరణ అమలు చేస్తాం**



రాపూరు, ఆత్మకూరు, ఉదయగిరి, వెంకటగిరి రేంజ్‌ల పరిధిలోని అటవీ ప్రాంతాన్ని టైగర్ కారిడార్‌గా గుర్తిస్తూ శేషాచలం టైగర్ కారిడార్‌లో విలీనం చేశారు. ఇకపై ఈ ప్రాంతంలో ప్రత్యేక కార్యచరణ అమలు చేసేలా చర్యలు తీసుకొంటున్నాము. ఇప్పటికే రాష్ట్రవ్యాప్తంగా పులుల గణన ప్రారంభమవగా జిల్లాలో మార్చి 1 నుంచి 45 రోజులపాటు జరగనున్నది. ఇందుకోసం అవసరమైన సీసీ కెమెరాలను సిద్ధం చేసుకున్నాము. సిబ్బందికి త్వరలో శిక్షణ ఇప్పించనున్నాము.

- మహబూబ్‌బాషా, డీఎఫ్‌వో



విద్యుద్దీప వెలుగుల్లో కలెక్టరేట్ భవనం

# గణతంత్ర వేడుకలకు సర్వం సిద్ధం

నెల్లూరు (హరనాధపురం) జనవరి 25 (ఆంధ్రజ్యోతి) : 76వ గణతంత్ర దినోత్సవ వేడుకలకు నెల్లూరులోని పోలీస్ పరేడ్ మైదానం ముస్తాబయ్యింది. ఆదివారం ఉదయం 9గంటలకు కలెక్టర్ ఆనంద్ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి, పోలీసు గౌరవ వందనం స్వీకరిస్తారు. అనంతరం ప్రజలనుద్దేశించి ప్రసంగిస్తారు. ఆ తర్వాత జిల్లా ప్రగతి శకటాల ప్రదర్శన, విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలు జరగనున్నాయి. విధుల్లో ఉత్తవ ప్రతిభ కనబరిచిన అధికారులకు, ఉద్యోగులకు, సేవా సంస్థలకు ప్రశంసా పత్రాలు ప్రదానం చేయనున్నారు. కాగా, స్వర్ణాంధ్ర 2047 విజన్ ముఖ్య ఉద్దేశంతో శకటాల రూపకల్పన చేశారు. పేదరికం లేని సమాజం కోసం తీసుకున్న అంశాలపై డీఆర్‌డీఏ పీడీ నాగరాజకుమారి ఆధ్వర్యంలో శకటాన్ని రూపొందించారు. ఇదేరీతిలో వివిధ శాఖలకు చెందిన 10 శకటాలను రూపొందించారు. జాయింట్ కలెక్టర్ కార్తీక్ శనివారం సాయంత్రం పోలీస్ పెరేడ్ మైదా నాన్ని, జరుగుతున్న ఏర్పాట్లను వివిధ శాఖల అధికారులతో కలిసి పరిశీలించారు. పూర్తి స్థాయిలో శకటాలను సిద్ధం చేసి ప్రదర్శనకు ఉంచాలని సూచించారు. మీడియా, వీఐపీ గ్యాలరీల ఏర్పాట్లు పరిశీలించారు. కాగా, గణతంత్ర దినోత్సవం సందర్భంగా కలెక్టరేట్, కార్పొరేషన్ కార్యాలయాలను విద్యుద్దీపాలతో శోభాయమానంగా అలంకరించారు.

**కవాతు రిహార్సల్స్ పరిశీలన**

నెల్లూరు (క్రైం) : గణతంత్ర దినోత్సవ వేడుకలకు కట్టుదిట్టమైన బందోబస్తు ఏర్పాట్లు చేయాలని ఎస్పీ కృష్ణకాంత్ పోలీసు అధికారులను ఆదేశించారు. పోలీసు పెరేడ్ మైదానంలో జరగనున్న గణతంత్ర దినోత్సవ వేడకలకు సంబంధించి కవాతు రిహార్సల్స్‌ను ఎస్పీ పరిశీలించారు.



పోలీస్ కవాతు మైదానంలో రూపుదిద్దుకున్న సభావేదిక



మానవహారంగా ఏర్పడ్డ విద్యార్థులు

# ఓటు హక్కు తప్పనిసరి!





మానవహారంలో పాల్గొన్న కలెక్టర్ ఆనంద్, వీసీ విజయభాస్కరరావు తదితరులు

- కొత్త ఓటర్ల కోసం వర్సిటీ పరిధిలో ప్రత్యేక డ్రైవ్
- వీఎస్‌యూ వీసీ విజయభాస్కరరావు వెల్లడి
- కలెక్టరేట్‌లో జాతియ ఓటర్ల దినోత్సవం

నెల్లూరు (హరనాధపురం) జనవరి 25 (ఆంధ్రజ్యోతి) : 18 ఏళ్లు నిండిన ప్రతి ఒక్కరూ ఓటు హక్కు కలిగి ఉండటం, వినియోగించుకోవడం రెండూ ముఖ్యమని విక్రమ సింహపురి విశ్వవిద్యాలయం (వీఎస్‌యూ) ఉపకులపతి ఎస్.విజయ భాస్కర్‌రావు తెలిపారు. శనివారం కలెక్టరేట్‌లోని తిక్కన ప్రాంగణంలో 15వ జాతీయ ఓటరు దినోత్సవం నిర్వహించారు. తొలుత కలెక్టరేట్‌లోని అధికారులు, ఉద్యోగులు, నగరంలోని వివిధ కళాశాలల విద్యార్థులతో కలిసి వర్సిటీ వీసీ, కలెక్టర్ ఆనంద్, జాయింట్ కలెక్టర్ కార్తీక్, డీఆర్‌వో ఉదయ భాస్కరరావు, ఆర్డీవో అనూష మానవహారంగా ఏర్పడ్డారు. అనంతరం జరిగిన సమావేశాన్ని వీసీ జ్యోతిప్రజ్వలన చేసి మాట్లాడారు. దేశ భవిష్యత్‌ను నిర్దేశించే యువత తమ ఓటును తప్పనిసరిగా నమోదు చేసుకోవాలని పిలుపునిచ్చారు. కొత్త ఓటరు నమోదు కోసం తమ వర్సిటీ పరిధిలోని 98 కళాశాలలో ప్రత్యేక డ్రైవ్ నిర్వహిస్తున్నట్లు చెప్పారు. కలెక్టర్ మాట్లాడుతూ ఓటుహక్కు ప్రతి పౌరుడి మౌలిక హక్కు అని అన్నారు. డిగ్రీ, ఇంజనీరింగ్ చేరే సమయంలోనే ప్రతి ఒక్కరినీ ఓటు నమోదు చేసుకునే విధంగా ప్రోత్సహించాలన్నారు. కాగా ఓటరు దినోత్సవ సందర్భంగా నిర్వహించిన వివిధ పోటీల్లో విజేతలను అబినందించారు. అదేవిధంగా జేసీ కార్తీక్, భారత ఎన్నికల కమిషనర్ రాజీవ్‌కుమార్ తదితరులు ప్రసంగించారు. సీనియర్ ఓటర్లు కొప్పల నరసయ్య, వెంకటేశ్వర్లు, సుబ్బారావు, కృష్ణమ్మ, సుగుణమ్మ, కాంతారావులను సత్కరించారు. ఈ కార్యక్రమంలో డీఆర్‌డీఏ పీడీ నాగరాజకుమారి, ఆర్ఐఓ శ్రీనివాసులు, తదితరులు పాల్గొన్నారు.

## సర్పంచులకు అరుదైన గౌరవం

నెల్లూరు (జడ్పీ) : జిల్లాలోని పలువురు సర్పంచులకు అరుదైన గౌరవం లభించింది. కేంద్ర ప్రభుత్వం ఇధ్వర్యంలో ఢిల్లీలో ఆదివారం జరిగే గణతంత్ర వేడుకల్లో పాల్గొనేందుకు జిల్లాలోని ఇద్దరు సర్పంచులు ఆహ్వానాలు అందాయి. మర్రిపాడు మండలం చాబోలు సర్పంచు శ్రీనివాసులురెడ్డి, కొడవలూరు మండలం మిక్కిలింపేట సర్పంచు చంద్రశేఖర్‌రెడ్డి ఢిల్లీకి బయలుదేరి వెళ్లారు. కేంద్ర ప్రభుత్వ పథకాలను పంచాయతీ పరిధిలో సమర్థవంతంగా అమలు చేసినందుకు వీరిని ఎంపిక చేశారు. అలాగే రాష్ట్ర ప్రభుత్వం విజయవాడలో నిర్వహించే గణతంత్ర దినోత్సవ కార్యక్రమానికి తోటపల్లిగూడూరు మండలం వీలుకానిపల్లి సర్పంచు గోపిరెడ్డి పావనిని కలెక్టర్ ఆనంద్ ఎంపిక చేశారు.

## వ్యాధి నిర్ధారణలో మరింత కచ్చితత్వం

**ఆత్మకూరు జిల్లా వైద్యశాలలో ఎక్స్‌రే పరికరాల ఏర్పాటు**

ప్రభుత్వ వైద్యశాలల్లో ఎక్స్‌రేకు ఏళ్ల తరబడి పాత యంత్రాలే వాడుతున్నారు. వీటి స్థానంలో ఆధునిక ఎక్స్‌రేలను అమర్చాలని కూటమి ప్రభుత్వం ప్రతిపాదించింది. ఈ నేపథ్యంలో ఇటీవల ఆత్మకూరులోని ప్రభుత్వ జిల్లా వైద్యశాలలో రూ.18 లక్షలకు పైబడి వ్యయంతో 300, 500 మెగా యాంప్స్ సామర్థ్యంతో కూడిన యంత్రాలను ఏర్పాటు చేశారు. ఇవి రోగాన్ని, లోపాన్ని నిశితంగా గుర్తించి నివేదికలు ఇస్తాయని డాక్టర్లు చెబుతున్నారు. న్యూమోనియా, మూత్ర పిండాల్లో రాళ్లు, గుండె సంబంధిత సమస్యలు నూతనంగా అమర్చిన ఎక్స్‌రే యంత్రాలతో స్పష్టంగా గుర్తించే అవకాశం అందుబాటులోకి వచ్చింది. ఈ నిర్ధారణ పరీక్షలు చేసుకోవాలంటే ప్రైవేట్ కేంద్రాల్లో రూ.1500 నుంచి 2000 వరకు వెచ్చించాల్సి ఉంటుంది. అయితే, ఆత్మకూరులోని ప్రభుత్వ జిల్లా వైద్యశాలలో ఉచితంగానే ఈ పరీక్షలు చేయించుకోవచ్చు. త్వరలో ఎమ్మార్ఐ, సిటీస్కాన్ యంత్రాలు కూడా రానున్నాయి. అంతేగాక బ్లడ్ బ్యాంకు ఏర్పాటుకు అవసరమైన అనుమతులు కూడా లభించాయి. అయితే, ఆధునిక యంత్రాలు అందుబాటులోకి వచ్చినా టెక్నీషియన్ల కొరత వెంటాడుతూనే ఉంది. ఎక్స్‌రే విభాగంలో నలుగురు టెక్నీషియన్లు ఉండాల్సి ఉండగా ఇద్దరు మాత్రమే ఉన్నారు. మిగిలిన రెండు పోస్టులను భరీ చేస్తే రోగులకు ఎంతో సౌలభ్యంగా ఉంటుంది.

- ఆత్మకూరు (ఆంధ్రజ్యోతి)





ఆత్మకూరు జిల్లా ప్రభుత్వ వైద్యశాలలో ఏర్పాటు చేసిన 500, 300 ఎంఏ ఎక్స్‌రే యంత్రాలు

# కార్పొరేషన్‌లో రగడ!

- మేయర్ భర్త వర్సెస్ కమిషనర్ సీసీ
- ప్రింటు్లు తీస్తుండగా పేషీని మూసేసిన జయవర్ధన్
- వివాదం ముదిరి స్టేషన్‌లో పరస్పర ఫిర్యాదులు
- కేసు నమోదు, మేయర్ భర్త అరెస్ట్

నెల్లూరు (సిటీ), జనవరి 25 (ఆంధ్రజ్యోతి) : నెల్లూరు నగర పాలక సంస్థ కార్యాలయంలో మేయర్ స్రవంతి భర్త జయవర్ధన్, కమిషనర్ సూర్యతేజ సీసీ ప్రవీణ్ మధ్య రగడ జరిగింది. తమ పేషీలోకి ఎందుకు వచ్చావంటూ నిలదీసిన జయవర్ధన్ ప్రింటు్లు తీస్తున్న ప్రవీణ్‌ను లోపలే ఉంచి పేషీకి తాళం వేశారు. దీంతో వివాదం ముదిరింది. ఈ క్రమంలో జయవర్ధన్‌పై కార్పొరేషన్ సిబ్బంది పోలీసు స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. ఈ ఘటన శనివారం జరగ్గా రాజకీయ నేతల్లో చర్చనీ యాంశమైంది.

నెల్లూరులో శనివారం ఉదయం కమాంట్ కంట్రోల్ భవనంలో ఇంజనీరింగ్ అసిస్టెంట్లతో కమిషనర్ సూర్యతేజ సమావేశమయ్యారు. మోడల్ స్కూళ్ల ఏర్పాటుపై నిర్వహించిన ఈ సమీక్షలో ఇంజనీర్ల వారీగా వివరాలు పంపాల్సి ఉండగా, ప్రింటు్లు అవసర మయ్యాయి. దీంతో మరిన్ని కాగి తాలు తెమ్మని కమిషనర్ ఆదేశిం చడంతో ఆయన సీసీ ప్రవీణ్ 9.20 గంటల సమయంలో కార్యాలయంలో ఉద్యోగులు ఎవరూ రాకపోవడంతో మేయర్ పేషీలో ఉన్న ఫొటో్గ్రాఫర్ సాయంతో ప్రింటు్లు తీస్తున్నారు. ఆ సమయంలో అక్క డకు వచ్చిన మేయర్ భర్త జయవర్ధన్ ప్రింటు్లు తీస్తున్న ప్రవీణ్ చూసి 'నీకు మా పేషీలో ఏం పని?' అంటూ ప్రశ్నించారు. దీంతో ఆయన బయటకు వస్తుండగా ప్రవీణ్‌తో పాటు మేయర్ ఫొటో గ్రాఫర్‌ను లోపలే ఉంచి పేషీకి తాళం వేశారు. ఇంతలో అక్కడకు వచ్చిన మేయర్ స్రవంతికి విషయం చెప్పారు. కార్పొరేషన్ కార్యాలయ మేనేజర్ ఇనయతుల్లా అక్కడకు చేరుకుని వివాదాన్ని సర్దుబాటు చేసి సీసీ ప్రవీణ్ తీసుకెళ్లారు.



దర్గామిట్ట స్టేషన్‌లో ఫిర్యాదు చేసి వస్తున్న సీసీ ప్రవీణ్

**• పోలీసులకు ఇరువురి ఫిర్యాదు**

కమిషనర్ సీసీ ప్రవీణ్ విధులకు ఆటంకం కలిగించడమేకాక గదిలో పెట్టి నిర్బంధించాడన్న కారణంతో కార్పొరేషన్‌లోని అధికా రులు, ఉద్యోగులు సహా యంతో సీసీ ప్రవీణ్ దర్గామిట్ట పోలీసులకు జయ వర్ధన్‌పై ఫిర్యాదు చేశారు. కాగా తమ పేషీలోకి అన ధికారికంగా చొరబడి కంప్యూటర్లు ఆన్‌చేసి అందులోని సమాచారం పరి శీలించాడని మేయర్ వర్గం ప్రవీణ్‌పై పోలీసులకు ఫిర్యాదు చేసింది. అంతేగాక తమ పేషీలో జరిగిన రగడపై మేయర్ దంపతులు కలెక్టర్ ఆనంద్‌ను కలిసి ఫిర్యాదు చేశారు. కాగా, శనివారం సాయంత్రం సీసీ ఫిర్యాదు మేరకు మేయర్ భర్తను దర్గామిట్ట పోలీసులు అరెస్ట్ చేసి, రిమాండ్‌కు తరలించారు.



స్టేషన్‌లో మేయర్ భర్త జయవర్ధన్



మలేషియాలో అతిపెద్ద కరెన్సీ ఇదే!

## ఏ దేశంలో.. ఏ కరెన్సీ!

- 250 దేశాల పురాతన నాణేలు, కరెన్సీ నోట్లు
- నెల్లూరులో కాయిన్ ఎగ్జిబిషన్ ప్రారంభం

పురాతన కాలంలో ఎలాంటి నాణేలు వాడేవారు.. ఏ దేశంలో ఏ కరెన్సీ వాడుకలో ఉంది? ప్రపంచంలో అతిపెద్ద కరెన్సీ నోటు ఎక్కడుంది. దాని విలువ ఎంత? ఇలాంటి విషయాలు తెలుసుకో వడం ఎంతో ఆసక్తిని కలిగిస్తాయి. మరి ఈ సమాచారం అంతా ఒకేచోట లభిస్తే.. అది కూడా ప్రదర్శన రూపంలో ఉంటే భలే ఉంటుంది కదూ. ఇదే ఆలోచనతో నెల్లూరులో ఏర్పాటు చేసిన ప్రదర్శన అందరినీ ఆకట్టుకుంటోంది. వినోదంతో పాటు విజ్ఞానాన్ని పంచుతోంది. శనివారం నెల్లూరులోని ఏర్పాటు చేసిన అంతర్జా తీయ కాయిన్ ఎగ్జిబిషన్‌ను కలెక్టర్ ఓ.ఆనంద్ ప్రారంభించారు. రెండు రోజుల పాటు జరిగే ఈ ఎక్స్‌పోలో ఎలాంటి నాణేలు, కరెన్సీ నోట్లు ఉంటాయన్న అంశాలపై ఆంధ్రజ్యోతి ప్రత్యేక కథనం..

- వివరాలు 7లో

## వైద్యుల నియామకానికి
# 28న ఇంటర్వ్యూలు

నెల్లూరు (వైద్యం) జనవరి 25 (ఆంధ్రజ్యోతి): వైద్య ఆరోగ్యశాఖలో ఖాళీగా ఉన్న వైద్యుల పోస్టుల భర్తీ చేసేందుకు నేరుగా ఇంటర్వ్యూలకు హాజరు కావాలని జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి శనివారం ఒక ప్రకటనలో తెలియచేశారు. నేషనల్ హెల్త్ మిషన్ ప్రాతిపదికన ఆత్మకూరు జిల్లా ఆసుపత్రిలో ఈ నియామకం జరుగుతుందన్నారు. ఈనెల 28న నేరుగా వైద్య ఆరోగ్యశాఖలో వాక్ఇన్ ఇంటర్వ్యూకు హాజరు కావాలన్నారు. వచ్చేటప్పుడు అర్హత పత్రాలను తీసుకు రావాలన్నారు.

● సిబ్బంది నియామకానికి దరఖాస్తులు

అలాగే నెల్లూరు డైస్ సెంటర్ పరిధిలోని ఆత్మకూరు ఆసుపత్రిలో ఆడియాలజిస్ట్ కమ్ స్పీచ్ థెరపిస్ట్, డెంటల్ టెక్నీషియన్ పోస్టుకు ఈనెల 28లోగా దరఖాస్తు చేయాలని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి తెలిపారు.



తిరుమలకు మహా పాదయాత్ర

పొదలకూరు పట్టణంలోని శ్రీదేవి భూదేవి సమేత కల్యాణ వేంకటేశ్వర స్వామి ఆలయం నుంచి శనివారం 80 మంది భక్తులు మహా పాదయాత్రగా తిరుమలకు బయలు దేరారు. రాష్ట్రం సుభిక్షంగా ఉండాలనే సదాశయంతో గత తొమ్మిదేళ్లుగా ప్రతి ఏటా జనవరి 25వ తేదీ ఈ పాదయాత్ర చేపడుతున్నట్లు భక్తులు తెలిపారు. తొలుత ఆలయంలో పూజలు నిర్వహించిన అనంతరం పాదయాత్ర ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు, అల్లూరు రమణయ్య, తదితరులు పాల్గొన్నారు.

- పొదలకూరు(ఆంధ్రజ్యోతి)


# యోగా సాధనతో సంపూర్ణ ఆరోగ్యం

నెల్లూరు (సాంస్కృతికం) జనవరి 25 (ఆంధ్రజ్యోతి) : యోగా సాధనతో ప్రతి ఒక్కరికి సంపూర్ణ ఆరోగ్యం లభిస్తుందని పతంజలి యోగాపీఠ్ చీఫ్ సెంట్రల్ ఇన్‌చార్జి స్వామి పరమార్థదేవ్ మహరాజ్ తెలిపారు. శనివారం స్థానిక కస్తూర్బా గార్డెన్స్‌లో పతంజలి యోగ సమితి, భారత్ స్వాభిమాన్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఉచిత సమీకృత యోగా శిబిరాన్ని ఆయన ప్రారంభించి, శిక్షణ ఇచ్చారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఆరోగ్యం మన ప్రథమ ప్రాధాన్యమని, శారీరక, మానసిక ఆరోగ్యం కోసం యోగా మన దినచర్యలో భాగం కావాలని కోరారు. కార్యక్రమంలో పతంజలి యోగా సమితి రాష్ట్ర అధ్యక్షుడు బాలాజీ యోగాచార్య, భారత్ స్వాభిమాన్ ట్రస్ట్ జిల్లా అధ్యక్షుడు విజయ్‌కుమార్‌రెడ్డి, పతంజలి యోగా సమితి ప్రతినిధి పెంచలయ్య, యోగాసన ఆర్ఫ్ రాష్ట్ర టెక్నికల్ సెక్రటరీ అనీల్‌కుమార్, పద్మావతి, లయన్స్ క్లబ్ ప్రతినిధులు, యోగా సంస్థల ప్రతినిధులు, యోగ సాధకులు పాల్గొన్నారు.



యోగా శిబిరాన్ని ప్రారంభిస్తున్న పరమార్థదేవ్ మహరాజ్

**ఎవరికీ పట్టని తాగునీటి వృథా..!**



తాగునీటిని సంరక్షించి భావితరాలకు అందించం డని ప్రభుత్వం లక్షలు వెచ్చించి అవగాహన కార్యక్రమాలు చేపడుతోంది. కానీ క్షేత్రస్థాయిలో ఆచరణ కు నోచుకోవడం లేదనేందుకు నిదర్శనం విడవలూరు మండలం ముదివర్తి పంచాయతీలో మురుగు కాలువ లోకి నిరంతరాయంగా తాగునీరు వృథాగా పోవడమే. ఈ పంచాయతీలో నెలల తరబడి తాగునీరు వృథాగా కాలువలోనికి వదిలేశారు. దీనిని ఎవరూ పట్టించుకున్న పాపాన పోవడం లేదు. దీనిపై గ్రామస్థులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా తాగునీటి వృథాను అరికట్టాలని గ్రామస్థులు కోరుతోన్నారు.

- విడవలూరు(ఆంధ్రజ్యోతి)



## న్యూస్ బాక్స్

### కోవూరు పూర్వ కార్యదర్శిపై క్రమశిక్షణ చర్యలు

కోవూరు, జనవరి 25(ఆంధ్రజ్యోతి): కోవూరు పంచాయతీ పూర్వ కార్యదర్శి శివకుమార్‌పై క్రమశిక్షణ చర్యలు తీసుకోవాలని జిల్లా పంచాయతీ అధికారిని లోకాయుక్త ఆదేశించింది. ఈ మేరకు ఆ ఉత్తర్వులను డీపీవో రాష్ట్ర పంచాయతీరాజ్ కమిషనర్ దృష్టికి తీసుకెళ్లారు. కోవూరులో ఓ బిల్డర్‌కు 7 అంతస్తుల అపార్ట్‌మెంట్ నిర్మాణానికి శ్రీకారం చుట్టగా నుడా అనుమతి రాలేదు. కానీ అప్పటి పంచాయతీ కార్యదర్శి శివకుమార్ 6 అంతస్తుల నిర్మాణానికి అనుమతి ఇచ్చారు. బిల్డర్ మాత్రం 7 అంతస్తుల నిర్మాణం చేపట్టారు. దీనిపై ఎస్.రామచంద్రరావు లోకాయుక్తకు ఫిర్యాదు చేశారు. ఆ ఫిర్యాదును స్వీకరించిన లోకాయుక్త బిల్డర్‌కు నోటీసులు జారీ చేసింది. నుడా అధికారులు కూడా తాము ఎలాంటి అనుమతులు ఇవ్వలేదని రాతపూర్వకంగా తెలియజేశారు. దీంతో కార్యదర్శిపై క్రమశిక్షణ చర్యలు తీసుకోవాలని లోకాయుక్త ఆదేశించింది. దీనిపై తగిన చర్యలు తీసుకోవాలని డీపీవో ఉన్నతాధికారులను కోరారు.

### గురుకులం నుంచి ముగ్గురు విద్యార్థుల పరారీ

ఉదయగిరి, జనవరి 25 (ఆంధ్రజ్యోతి): గండిపాళెం బాలుర గురుకుల పాఠశాల నుంచి శనివారం ముగ్గురు విద్యార్థులు పరారయ్యారు. 9వ తరగతి చదువుతున్న వెంకటేశ్వర్లు, హర్ష, ప్రణయ్‌లు మధ్యాహ్న భోజనం అనంతరం పాఠశాల నుంచి వెళ్లిపోయారు. మధ్యాహ్నం 2.20 గంటలకు నిర్వహించిన స్టడీ అవర్‌లో ఉపాధ్యాయుడు అటెండెన్స్ పిలవగా ఆ ముగ్గురు హాజరు కాలేదు. ఈ విషయాన్ని ప్రిన్సిపాల్ పుష్పరాజ్ ఉన్నతాధికారులకు సమాచారం అందించారు. కాగా, విధులు ముగించుకుని ఇంటికెళుతున్న ఓ ఉపాధ్యాయుడికి వరికుంటపాడు మండలం జీ.కొండారెడ్డిపల్లి వద్ద ఇద్దరు విద్యార్థులుకనిపించారు. ప్రిన్సిపాల్‌కు సమాచారం అందించడంతో వారిని పాఠశాలకు తీసుకెళ్లారు. పారిపోయిన వెంకటేశ్వర్లు గురించి వారిని అడగ్గా తమకు తెలియదని సమాధానం ఇచ్చారు. దీంతో స్థానిక పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేయడంతో వారు విచారణ చేపట్టారు.

### తండ్రి హత్య కేసులో తనయుడి అరెస్టు

కొడవలూరు, జనవరి 25 (ఆంధ్రజ్యోతి): మండలంలోని మిక్కిలింపేటలో జరిగిన తండ్రి హత్య కేసులో శనివారం తనయుడిని అరెస్టు చేసినట్లు డీఎస్పీ శ్రీనివాస్ తెలిపారు. స్థానిక పోలీస్‌స్టేషన్‌లో జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ హత్యకు గురైన దేవుళ్ల రమేష్ తన భార్య సుశీలమ్మల మధ్య మనస్పర్థలు వచ్చి విడిపోయారన్నారు. ఈ క్రమంలో రమేష్‌ను అడ్డు తొలగిస్తే ఆస్తి మొత్తం తమకు వస్తుందనే ఆలోచనతో ఆమె తన చిన్నకుమారుడు అజయ్‌ని ఉసిగొలిపి తండ్రిని చంపమని చెప్పిందన్నారు. తల్లి సూచనలతో అతను కిరాయి హంతకులకు రూ.5లక్షల సుపారి ఇవ్వగా వారు ఆయనను హత్య చేశారని తెలిపారు. ఈ కేసును దర్యాప్తులో కుమారుడు అజయ్ కిరాయి హంతకులతో తండ్రిని హత్య చేయించినట్లు తేలడంతో అతనిని అరెస్టు చేసి కోర్టులో హాజరుపరిచామన్నారు. ఈ సమావేశంలో సీఐ ఏ.సురేంద్రబాబు, ఎస్ఐలు కోటిరెడ్డి, నరేష్, తదితరులు పాల్గొన్నారు.

### చిట్టీల పేరుతో మోసం

నెల్లూరు(క్రైం) : చిట్టీల పేరుతో పలువురిని మోసం చేసి కుటుంబంతో సహా పరారైన మహిళపై బాలాజీ నగర్ పోలీసులు కేసు నమోదు చేశారు. పోలీసుల కథనం మేరకు, సరస్వతీ నగర్‌కు చెందిన లక్ష్మీ వద్ద సుమారు 15 మంది చిట్టీలు వేశారు. గత నెల 23న రాత్రి లక్ష్మీ కుటుంబంతో సహా ఇళ్లు విడిచి వెళ్లిపోయింది. దీంతో ఆమె చేతిలో మోసపోయిన ఆదిలక్ష్మి శనివారం రాత్రి బాలాజీనగర్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. కేసు నమోదు చేసినట్లు ఇన్‌స్పెక్టర్ సాంబశివరావు తెలిపారు.





దివంగత ఎన్టీఆర్ ఫొటోతో ముద్రించిన రూ.100 కాయిన్



- 250 దేశాల పురాతన నాణేలు, కరెన్సీ నోట్లు
- ప్రత్యేక ఆకర్షణగా అతిపెద్ద కరెన్సీ నోటు
- నెల్లూరులో కాయిన్ ఎగ్జిబిషన్ ప్రారంభం



నాణేలను పరిశీలిస్తున్న కలెక్టర్ ఆనంద్ తదితరులు

# ఏ దేశంలో.. ఏ కరెన్సీ!

నెల్లూరు(విద్య), జనవరి 25 (ఆంధ్రజ్యోతి) : పురాతన నాణేలు, కరెన్సీ నోట్లు, చరిత్ర, సంస్కృతి కలిపి నాగరికతలను మనముందు నిలిపే ప్రతిబింబాలు. నోట్లు, నాణేలలో పొందుపరిచిన చిత్రాలను చూస్తే అప్పటి ప్రజల జీవన విధానం అవగతమవుతుంది. నాణేలు, నోట్ల సేకరణను హాబీగా మార్చుకున్న కొందరు స్నేహితులు బృందంగా ఏర్పడి ప్రదర్శనలు ఏర్పాటు చేస్తున్నారు. శాతవాహనుల కాలం నుంచి నేటి కలియుగం వరకు వినియోగించిన నాణేలు ప్రదర్శనకు ఉంచారు. పోర్చుగీస్, ఫ్రెంచ్, డచ్, బ్రిటీష్ వారి పాలనలో ఉన్న కరెన్సీ స్వాతంత్ర్యానంతరం మన దేశంలో అమలవుతున్న కరెన్సీకి ప్రదర్శనలో చోటు కల్పించారు. రిన్గిట్ మలేషియా (ఆర్ఎం 600) పేరుతో తయారు చేసిన అతిపెద్ద నోటును సైతం ప్రదర్శనకు ఉంచారు. పర్యావరణంపై 145 దేశాలు ముద్రించిన 613 రకాల నాణేలు, వైల్డ్ లైఫ్‌పై వివిధ సందర్భాల్లో 120 దేశాలు ముద్రించిన నాణేలు వీక్షకులను కట్టిపడేశాయి. అలాగే వైల్డ్‌లైఫ్ ఫ్లైయింగ్ ఫిష్ నాణేలు, ఫ్రాన్స్ స్విట్జర్లాండ్ సెంటెడ్ స్టాంప్‌లు ప్రత్యేకంగా ఉన్నాయి. ఇన్ని విశేషాలు కలిగిన ఈ ప్రదర్శన వెనుక ఎంతో శ్రమ ఉందని నిర్వాహకులు చెబుతున్నారు. భావితరాలకు పురాతన నాణేలు, కరెన్సీపై అవగాహన కల్పించాలన్న ఉద్దేశంతో ఐదు దశాబ్దాల పాటు కష్టపడి సేకరించిన చరిత్ర గుర్తులతో ప్రదర్శన ఏర్పాటు చేశామని తెలిపారు. దాదాపు 250 దేశాలకు చెందిన కరెన్సీ నోట్లు, కాయిన్స్ దేశంలో అతిపెద్ద నోటు, చిన్న నోటు, రాజుల కాలం నాటి కాయిన్స్, బంగారు, వెండి, రాగి, కంచు, గ్లాస్ కాయిన్స్, బంగారుపూత, వెండిపూత నోట్స్ లాంటి వివిధ రకాల కాయిన్స్, నోట్లు, స్టాంపుల ప్రదర్శన ప్రత్యేక ఆకర్షణగా నిలుస్తోంది.



కాయిన్స్, కరెన్సీని తిలకిస్తున్న విద్యార్థులు

● **ఎక్స్‌పో అభినందనీయం : కలెక్టర్**

చరిత్రను తెలిపేలా నెల్లూరులో ఇంటర్నేషనల్ కాయిన్స్ ఎక్స్‌పో నిర్వహించడం అభినందనీయమని కలెక్టర్ ఓ.ఆనంద్ అన్నారు. పార్థసారధి నగర్‌లోని సిల్వర్‌ఓక్స్ పాఠశాలలో ఎక్స్‌పోను కలెక్టర్ ప్రారంభించి, మాట్లాడారు. ఈ ప్రదర్శన ద్వారా విద్యార్థులు, యువత ఎంతో జ్ఞానాన్ని, ఆర్థిక పరిస్థితులపై అవగాహన పెంచుకునే అవకాశం ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్ఐఓ ఎ.శ్రీనివాసులు, విజయవాడ సీసీసీ డైరక్టర్ సీహెచ్.సుధీర్, పాఠశాల డైరెక్టర్ షణ్ముఖాచారి తదితరులు పాల్గొన్నారు.





రాష్ట్ర ప్రభుత్వ సీఎస్ నుంచి అవార్డు అందుకుంటున్న తహసీల్దార్ సుబ్బయ్య

### ఉత్తమ ఎన్నికల అధికారిగా మనుబోలు తహసీల్దారు

● రాష్ట్ర ప్రభుత్వ సీఎస్ నుంచి అవార్డు ప్రదానం

మనుబోలు, జనవరి 25: జాతీయ ఓటర్ల దినోత్సవం సందర్భంగా శనివారం మనుబోలు తహసీల్దార్ సీహెచ్, సుబ్బయ్య రాష్ట్ర చీఫ్ సెక్రటరీ చేతుల మీదుగా విజయవాడలో ఉత్తమ ఎన్నికల అధికారిగా అవార్డు అందుకున్నారు. 2024 సార్వత్రిక ఎన్నికల్లో తహసీల్దారు బాపట్ల జిల్లా పర్చూరు నియోజకవర్గ ఏఆర్‌వో (అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారి)గా పనిచేశారు. అక్కడ ఎన్నికలను సమర్థవంతంగా నిర్వహించి, విశిష్టసేవలు అందించినందుకు గాను ఉత్తమ ఎన్నికల అధికారిగా ఎన్నికల సంఘం గుర్తించింది. దీంతో తహసీల్దారు సుబ్బయ్య అవార్డును అందుకున్నారు. ఈ కార్యక్రమంలో కృష్ణా జిల్లా కలెక్టర్ పాల్గొన్నారు.

# బాంకు మేనేజరు బలవన్మరణం

నెల్లూరు(క్రైం), జనవరి 25 (ఆంధ్రజ్యోతి): పనిఒత్తిడిని తట్టుకోలేక నగరంలోని న్యూమిలటరీ కాలనీకి చెందిన ఓ బ్యాంకు మేనేజరు శనివారం ఆత్మహత్య చేసుకున్నాడు. పోలీసుల కథనం మేరకు, న్యూమిలటరీ కాలనీ సెంట్రల్ పార్క్ అపార్ట్‌మెంట్‌లో ఎం శేఖర్(39)-భాగ్యలక్ష్మి దంపతులు ఉంటున్నారు. వారికి పదేళ్ల కిందట వివాహమైంది. వారికి ఓ కుమారుడు. శేఖర్ 18 నెలలుగా పొదలకూరురోడ్డులోని యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియాలో సీనియర్ మేనేజర్‌గా పనిచేస్తున్నారు. విధి నిర్వహణలో ఒత్తిడిని తట్టుకోలేక పోతున్నానని, చనిపోవాలని ఉందని శేఖర్ భార్యతో అనేక సార్లు చెబుతుండేవాడు. ఈ క్రమంలో శనివారం శేఖర్ తన కుమారుడితో కలిసి ఇంట్లో ఉండగా, భాగ్యలక్ష్మి పేరెంట్స్ మీటింగ్ కోసం కుమారుడు చదువుతున్న స్కూల్‌కు వెళ్లారు. కుమారుడు హాల్‌లో ఉండగా శేఖర్ బెడ్‌రూమ్‌లోకి వెళ్లి ఫ్యానుకు ఉరేసుకున్నాడు. స్కూల్ నుంచి భాగ్యలక్ష్మి భర్తతో మాట్లాడేందుకు ఫోన్‌చేయగా కుమారుడు ఫోన్ తీసి శేఖర్‌కు ఇచ్చేందుకు పడకగదిలోకి వెళ్లాడు. తండ్రి ఉరివేసుకుని ఉండటాన్ని గమనించి తల్లికి విషయం చెప్పాడు. దీంతో భాగ్యలక్ష్మి హుటాహుటిన ఇంటికి చేరుకుని వాచ్‌మన్ సాయంతో భర్తను కిందకు దించి 108కు ఫోన్‌చేశారు. 108 సిబ్బంది సంఘటనా స్థలానికి చేరుకొని శేఖర్‌ను పరీక్షించి అప్పటికే మృతి చెందాడని నిర్ధారించారు. ఈ మేరకు బాధితురాలు వేదాయపాలెం పోలీసులకు ఫిర్యాదు చేశారు. పోలీసులు కేసు నమోదు చేసి మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం జీజీహెచ్ మార్చురీకి తరలించారు. ఈ మేరకు ఎస్ఐ ముత్యాలయ్య కేసు దర్యాప్తు చేస్తున్నారు.

### గిరిజన పాఠశాలలో డ్వామా పీడీ తనిఖీ

మనుబోలు : స్థానిక చంద్రమౌళీనగర్ గిరిజన కాలనీలో ఉన్న ప్రాథమిక పాఠశాలను శనివారం డ్వామా పీడీ, సర్వేపల్లి నియోజకవర్గ ప్రత్యేకాధికారి గంగాభవాని ఆకస్మికంగా తనిఖీ చేశారు. విద్యార్థుల వివరాలపై ఆరా తీశారు. ప్రస్తుతం పాఠశాలలో కల్పించాల్సిన వసతులను అడిగి తెలుసుకున్నారు. పిల్లల ఆధార్ కార్డులు అప్‌డేట్ కాక అపార్‌లో నమోదు కావడంలేదని హెచ్ఎం అనంతయ్య ఆమె దృష్టికి తీసుకువచ్చారు. అలా నమోదు కాకపోతే రాప్‌బాక్స్‌లో ఉంచి, ఆ పిల్లలను పాఠశాల నుంచి తీసివేయాలని ప్రభుత్వ ఆదేశాలు ఉన్నాయని ఎంఈవో రమేష్ అన్నారు.

### రైల్వే డీఎస్పీ బాధ్యతల స్వీకరణ

నెల్లూరు(క్రైం), జనవరి 25 (ఆంధ్రజ్యోతి): నెల్లూరు రైల్వే డీఎస్పీగా జీ మురళీధర్ శనివారం బాధ్యతలు స్వీకరించారు. ఆయనకు రైల్వే అధికారులు, సిబ్బంది పుష్పగుచ్ఛాలిచ్చి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైళ్లల్లో నేరాల నియంత్రణకు పటిష్టమైన చర్యలు తీసుకుంటామని చెప్పారు.

# సూపర్‌సిక్స్ పథకాలు వెంటనే అమలు చేయాలి





కలెక్టరేట్ వద్ద నిరసన వ్యక్తం చేస్తున్న కాంగ్రెస్ నేతలు

నెల్లూరు (వైద్యం) జనవరి 25 (ఆంధ్ర జ్యోతి): కూటమి ప్రభుత్వం ప్రకటించిన సూపర్‌సిక్స్ పథకాలను వెంటనే అమలు చేయాలని కాంగ్రెస్ డిమాండ్ చేసింది. శనివారం కలెక్టరేట్ వద్ద పీసీసీ పిలుపు మేరకు తాళిబజావో (నిద్రపోతున్న ప్రభుత్వాన్ని నిద్రలేపడం) పేరిట నిరసన వ్యక్తం చేసింది. ఈ సందర్భంగా నెల్లూరు సిటీ ఇన్‌చార్జి నారప రెడ్డి కిరణ్‌కు మార్‌రెడ్డి మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ఎన్నికల మ్యానిఫెస్టోలో సూపర్‌సిక్స్ పథకాలు అమలు చేస్తామని మాయమాటలతో ఓట్లు దండుకున్నదని విమర్శించారు. అమ్మకు వందనం, మహిళలకు రూ. 15వేలు, చదువుతున్న విద్యార్థులకు నెలకు రూ.1500, రైతులు, అన్నదాతలకు ఏడాదికి రూ.20వేలు ఇస్తామని వాగ్దానం చేసిందన్నారు. నిరుద్యోగ భృతి కింద యువతకు రూ.3 వేలు, 20 లక్షల ఉద్యోగాలు, బీసీ వర్గాలను ఆదుకుం టామని హామీ ఇచ్చిందన్నారు. టీడీపీ, జనసేన, బీజేపీ నాయకులు వరుస అబద్ధాలు చెప్పి ప్రజలను వంచించారని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. కార్యక్రమం లో కాంగ్రెస్ నేతలు ఫయాజ్, ఏటూరి శ్రీని వాసులురెడ్డి, సంజయ్‌కుమార్, సురేష్, హుస్సేన్‌బాషా, గణేష్, మల్లికార్జునరెడ్డి పాల్గొన్నారు.

### టీసీసీ మార్కుల జాబితా విడుదల

నెల్లూరు(విద్య), జనవరి 25 (ఆంధ్రజ్యోతి): టెక్నికల్ సర్టిఫికెట్ కోర్సు (టీసీసీ) లోయర్, హయ్యర్ గ్రేడ్‌లకు సంబంధించిన డ్రాయింగ్, హ్యాండ్ లూమ్ వీవింగ్, టైలరింగ్, ఎంబ్రాయిడరీ ఫలితాల జాబితాలను శని వారం విడుదల చేసినట్లు డీఈవో డాక్టర్ బాలాజీరావు ఒక ప్రకటనలో తెలిపారు. మార్కుల జాబితాలు జిల్లా విద్యాశాఖ కార్యాలయంలో అందు బాటులో ఉన్నాయని, అభ్యర్థులు హాల్ టికెట్‌లు చూపించి పరీక్షల విభాగంలో తీసుకోవాలని ఆయన తెలిపారు.

# రెండు పొగాకు బ్యారన్ల దగ్ధం

● రూ.13 లక్షల నష్టం ● సత్యవోలు పంచాయతీ అగ్రహారంలో ఘటన

కొండాపురం, జనవరి 25 (ఆంధ్రజ్యోతి): సత్యవోలు పంచాయతీలోని అగ్రహారంకు చెందిన మార్తుల పెద వెంకటేశ్వర్లుకు చెందిన రెండు పొగాకు బ్యారన్లలో శుక్రవారం అర్ధరాత్రి మంటలు అలుముకుని దగ్ధం అయ్యాయి. బ్యారను క్యూరింగ్ జరుగుతుండగా ప్రమాదవశాత్తు మంటలు అంటుకున్నట్లు బాధితుడు వాపోయాడు. ప్రమాదంలో సుమారు రూ.10 లక్షల మేరకు నష్టం జరిగినట్లు బాధితుడు తెలిపారు. వెంకటేశ్వర్లు బ్యారను పక్కనే ఉన్న అతని తమ్ముడు మార్తుల చిన వెంకటేశ్వర్లు బ్యారనుకు నిప్పంటుకొని పాక్షికంగా దెబ్బతిని రూ.3లక్షలు నష్టం జరిగినట్లు తెలిపారు. మంటలను గమనించిన బాధితులు వింజమూరు ఫైర్‌స్టేషన్‌కు తెలియచేయగా వారు అక్కడికి మంటలను ఆర్పేలోగా పూర్తిగా కాలిపోయింది. ప్రభుత్వం తమను ఆదుకోవాలని బాధితులు కోరారు.



మంటల్లో కాలిపోతున్న బ్యారన్

### రోడ్డు ప్రమాదంలో ఐదుగురికి గాయాలు

వెంకటాచలం, జనవరి 25 (ఆంధ్రజ్యోతి) : మండలంలోని చవటపాళెం పంచాయతీ ఎర్రగుంట వద్ద చెన్నై-కోల్‌కత్తా జాతీయ రహదారిపై శనివారం జరిగిన రోడ్డు ప్రమాదంలో ఐదుగురికి గాయాలయ్యాయి. స్థానికుల కథనం మేరకు... తిరుపతి జిల్లా గూడూరు పట్టణానికి చెందిన గురవమ్మ, శీనయ్య, యలసయ్య, బుజ్జమ్మ, మల్లయ్యలు ఆటోలో నెల్లూరుకు వచ్చారు. ఆసుపత్రిలో పనులు ముగించుకుని తిరిగి అదే ఆటోలో గూడూరుకు వెళ్తుండగా ఎర్రగుంట దాటిన తర్వాత ఆర్విఎన్ఎల్ బ్రిడ్జి సమీపంలో రహదారిపై ఆగివున్న లారీని క్రాస్ చేస్తున్న సమయంలో వెనుక నుంచి మరో లారీ ఆగివున్న లారీని ఢీకొనడంతో అది అదుపుతప్పి ముందున్న ఆటోను ఢీకొనడంతో ఆటో బోల్తా పడింది. దీంతో ఆటోలో ఉన్న ఐదుగురిలో ఇద్దరికి తీవ్రగాయాలు కాగా ముగ్గురికి స్వల్ప గాయాలయ్యాయి. క్షతగాత్రులను చికిత్స నిమిత్తం వెంకటాచలం సీహెచ్‌సీకి తరలించారు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

**చికెన్ ధరలు**

నెల్లూరు పౌల్ట్రీ అసోసియేషన్

| | కిలో |
|---|---|
| బాయిలర్ లైవ్ | 138 |
| లేయర్ లైవ్ | 85 |
| స్కిన్ చికెన్ | 246 |
| స్కిన్‌లెస్ | 270 |
| లేయర్ | 145 |

**బంగారం, వెండి ధరలు**

బంగారం (22 క్యారెట్లు)

| | |
|---|---|
| ఒక గ్రాము ధర | రూ.7782 |
| వెండి కిలో ధర | రూ. 93,600 |
| వెండి ఒక గ్రాము | రూ.96.60 |

#### రిటైర్డ్ ఉద్యోగుల సమస్యల
### పరిష్కారానికి ప్రాధాన్యం

నెల్లూరు,(జడ్పీ),జనవరి25 (ఆంధ్రజ్యోతి) జిల్లాలోని రిటైర్డ్ విద్యుత్ ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి అధిక ప్రాధాన్యతనిస్తామని విద్యుత్‌శాఖ ఎస్‌ఈ విజయన్ తెలిపారు. స్థానిక ఎన్‌జీవో కార్యాలయంలో శనివారం రిటైర్డ్ విద్యుత్ ఉద్యోగుల సంక్షేమ సంఘ సమావేశం జరిగింది. ముఖ్య అతిథిగా హజరైన విజయన్ మాట్లాడుతూ రిటైర్డ్ ఉద్యోగుల అనుభవం, సలహాలు సంస్థకి అవసరం ఉందన్నారు. వారి సూచనల మేరకు వినియోగదారులకు మరింత మెరుగైన సేవలను అందిస్తామన్నారు. అలాగే రిటైర్డ్ ఉద్యోగులకు ఏమైనా సమస్యలు ఉంటే నేరుగా సంప్రదించవచ్చునని తెలిపారు. ఆనంతరం పలువురు రిటైర్డ్ ఉద్యోగులను సన్మానించారు. సమావేశంలో రిటైర్డ్ ఉద్యోగుల సంక్షేమ సంఘం నాయకులు అనీల్ కుమార్, ప్రభావతి, బాలచంద్ర, శివప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

### ఘర్షణ కేసులో ఇద్దరి అరెస్టు

నెల్లూరురూరల్,జనవరి 25 (ఆంధ్రజ్యోతి): భూవివాదంలో ఓ వ్యక్తిని దారుణంగా కొట్టి గాయపరిచిన కేసులో ఇద్దరికి అరెస్టు చేసి రిమాం డ్‌కు తరలించినట్లు రూరల్ సీఐ జీ వేణు శనివారం తెలిపారు. రూరల్ పరిధిలోని పాతమిట్టపాళెం వద్ద రెవెన్యూ శాఖకు చెందిన భూమిలో చెలరేగిన వివాదంలో విజయ్‌ను దారా శివయ్య, అతని కుమారుడు రాజు కొద్ది రోజుల క్రితం దారుణంగా కొట్టారని తెలిపారు. బాధితుడి ఫిర్యాదుతో కేసు నమోదు చేశామన్నారు.

### వ్యక్తి అనుమానాస్పద మృతి

అల్లూరు, జనవరి 25 (ఆంధ్రజ్యోతి): స్థానిక మారుతీకాలనీకి చెందిన తంబి సురేష్ (35) శనివారం రాత్రి అనుమానాస్పదంగా మరణించాడు. కుటుంబసభ్యులు, పోలీసులు తెలిపిన వివరాల మేరకు.. కుటుంబ కలహాలతో కలత చెందిన భార్య జీవన పిల్లలతో కలిసి ఉదయం నెల్లూరుకు వెళ్లింది. సాయంత్రానికి స్వగ్రామానికి తిరిగి వచ్చి చూడడంతో విగతజీవిగా వేలాడుతూ ఉండటాన్ని గమనించి కేకలు వేస్తూ బయటకు పరుగెత్తింది. అరుపులు విన్న స్థానికులు, బంధువులు అక్కడకు చేరుకొని సురేష్‌ను హుటాహుటిన అల్లూరు ప్రభుత్వాసుపత్రికి తరలించారు. పరీక్షించిన వైద్యులు అప్పటికే మృతిచెందినట్లు ధ్రువీకరించారు. రెండు రోజులుగా భార్యాభర్తల మధ్య వివాదాలు కొనసాగుతున్నట్లు తెలిసింది. ఈ మేరకు కేసు నమోదు చేసినట్లు పోలీసులు తెలిపారు.

## గణతంత్ర దినోత్సవానికి విస్తృత ఏర్పాట్లు


సంగం: ముగ్గులు వేస్తున్న విద్యార్థినులు

సంగం, జనవరి 25 (ఆంధ్రజ్యోతి): గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించేందుకు అన్ని ప్రభుత్వ కార్యాలయాలు, పాఠశాలలు, కళాశాలల్లో ఏర్పాట్లు పూర్తిచేశారు. తహసీల్దారు, ఎంపీడీవో, ట్రాన్స్‌కో, పోలీస్‌స్టేషన్, ఇరిగేషన్, పాఠశాలలు, కళాశాలలను ముస్తాబు చేశారు.

● ఉదయగిరి : మండలంలో ఆదివారం నిర్వహించనున్న గణతంత్ర వేడుకలకు ప్రభుత్వ, ప్రైవేటు కార్యాలయాలు, పాఠశాలల్లో అన్ని ఏర్పాట్లను సిద్ధం చేశారు. స్థానిక తహసీల్దారు, పోలీస్‌స్టేషన్, ఎంపీడీవో తదితర కార్యాలయాల్లో శనివారం సిబ్బంది ఆవరణలను శుభ్రం చేసి రంగు కాగితాలను అంటించారు.

## రైతు బాంధవుడు గొట్టిపాటి కొండపనాయుడు

● కావలి ఎమ్మెల్యే దగుమాటి కృష్ణారెడ్డి


కావలి టౌన్: నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే దగుమాటి కృష్ణారెడ్డి తదితరులు

కావలి టౌన్, జనవరి 25 (ఆంధ్రజ్యోతి): రైతుబాంధవుడు గొట్టిపాటి కొండపనాయుడు అని ఎమ్మెల్యే దగుమాటి కృష్ణారెడ్డి కొనియాడారు. శనివారం గొట్టిపాటి చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ట్రస్ట్ కార్యదర్శి జ్యోతి బాబురావు అధ్యక్షతన ఆయన వర్ధంతిని పురస్కరించుకుని ట్రంకురోడ్డు ప్రభుత్వ ఏరియా వైద్యశాల వద్ద నున్న విగ్రహానికి నివాళులర్పించి సంస్మరణ సభ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే పాల్గొని మాట్లాడారు. సోమశిల ఉత్తర కాలువ సాధనకు ఆయన చేసిన పోరాటం స్ఫూర్తిదాయకం అన్నారు. అనంతరం ఏరియా వైద్యశాల ప్రాంగణంలో ఏర్పాటు చేసిన అన్నదానంను ఎమ్మెల్యే ప్రారంభించారు. కార్యక్రమంలో నేతలు శ్రీహరినాయుడు, పట్టణ అధ్యక్షుడు గుత్తికొండ కిషోర్, మాజీ ఎఎంసీ ఛైర్మన్ మలిశెట్టి వెంకటేశ్వర్లు, మాజీ మున్సిపల్ ఛైర్‌పర్సన్ అలేఖ్య, పాలడుగు రంగారావు, లీగల్ సెల్ రాష్ట్ర ఉపాధ్యక్షులు పోట్లూరి శ్రీనివాసులు, నేతలు శ్రీరాములు, సీపీఐ నేత దామా అకయ్య, బ్రహ్మానందం పాల్గొన్నారు.

●జలదంకి: మాజీ ఎమ్మెల్యే స్వర్గీయ గొట్టిపాటి కొండపనాయుడు వర్ధంతిని జలదంకి, గట్టుపల్లిలో అభిమానులు, టీడీపీ నాయకులు నిర్వహించారు. గట్టుపల్లిలో ఏర్పాటు చేసిన ఆయన విగ్రహానికి గొట్టిపాటి చారిటబుల్ ట్రస్ట్ సభ్యులు తల్లపనేని మధుసూదనరావు, కొల్లా క్రిష్ణ, అంబటి హరిప్రసాద్‌నాయుడు, అభిమానులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. చింతలపాలెంలో క్రికెట్ పోటీలను నిర్వహించారు. జలదంకిలో టీడీపీ మండలాధ్యక్షుడు మధురెడ్డి ఆధ్వర్యంలో నేతలు నివాళులర్పించారు. కార్యక్రమాల్లో వంటేరు జయచంద్రారెడ్డి, పూనూరు భాస్కర్‌రెడ్డి, నిమ్మలపల్లి రామ్‌చైతన్య, కుట్టుబోయిన మాధవరావు యాదవ్ పాల్గొన్నారు.

## తుమ్మలపెంటలో అక్రమ లేఅవుట్ల తొలగింపు


లేవుట్లను ధ్వంసం చేయిస్తున్న ఎంపీడీవో శ్రీదేవి

కావలి రూరల్, జనవరి 25 (ఆంధ్రజ్యోతి): తుమ్మలపెంటలో అనుమతులు లేకుండా వేసిన లేవుట్లను శనివారం ఎంపీడీఓ శ్రీదేవి ఎక్స్‌వేటర్‌తో ధ్వంసం చేయించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడారు. సర్వే నెంబర్ 877/1, 876/2, 885లోని 3.67 ఎకరాల్లో 2ఏళ్ల కిందట పంచాయతీ, నుడా అనుమతులు లేకుండా వైసీపీ నేతలు అక్రమంగా లేఅవుట్లు వేసి ప్రభుత్వ ఆదాయానికి గండి కొట్టారని తెలిపారు. ఈ సర్వే నెంబర్లకు ఆనుకుని ప్రభుత్వ స్థలం 66సెంట్ల పోచమ్మదొరువును కూడా ఆక్రమించి లేఅవుట్‌లో కలిపేశారన్నారు. పోచమ్మదొరువు ఆక్రమణలు తొలగించి అభివృద్ధి చేస్తామని ఎంపీడీఓ చెప్పటంతో స్థానికులు హర్షం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో రూరల్ ఎస్‌ఐ తిరుమలరెడ్డి, ఇన్‌చార్జి ఈవోపీఆర్డీ సయ్యద్ అబ్దుల్ సమద్, వీఆర్వోలు కిరణ్, నారాయణ, విలేజ్ సర్వేయర్ సమీర్, అన్నగారిపాలెం బిట్-2 కార్యదర్శి రాంకిరణ్, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## చట్టాలపై అవగాహన అవసరం


మహిళా న్యాయ విజ్ఞాన సదస్సులో మాట్లాడుతున్న వాణి

బిట్రగుంట, జనవరి 25 (ఆంధ్రజ్యోతి): మహిళలు చట్టాలపై అవగాహన కలిగి ఉండాలని జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి కే.వాణి అన్నారు. బోగోలు వెలుగు కార్యాలయ సమావేశ భవనంలో శనివారం నిర్వహించిన మహిళా న్యాయ విజ్ఞాన సదస్సులో కావలి సివిల్ జూనియర్ జడ్జి సుధాకర్, సీనియర్, కావలి సివిల్ జడ్జి ఎం.శోభ పాల్గొని మాట్లాడారు. నేటి సమాజంలో జరిగే బాల్య వివాహం, వరకట్న వేధింపులు, మహిళలను చిన్నచూపు చూడటం, బాలికలకు విద్యకు దూరం ను అరికట్టాలంటే చట్టాల గురించి తెలిసి ఉండాలని వివరించారు. కార్యక్రమంలో కావలి ఫస్ట్‌క్లాస్ మెజిస్ట్రేట్ విక్రమసింహా, కావలి బార్ ప్రెసిడెంట్ సురేంద్రరెడ్డి, న్యాయవాది శ్రీదేవి, ఎంపీడీవో సుబ్రమణ్యం, న్యాయవాదులు ఎస్ఎక్స్ కెనడీ, ప్రత్యేక జడ్జి పరుశురామ్, లోక్ అదాలత్ మెంబరు మాలకొండారెడ్డి, పొదుపు సంఘాల సభ్యులు, గ్రామ సచివాలయ సిబ్బంది ఉన్నారు.



## ప్రజాస్వామ్యంలో ఓటు వజ్రాయుధం

● జాతీయ ఓటర్ల దినోత్సవంలో సీనియర్ సిటిజన్లకు సన్మానం

ఆత్మకూరు, జనవరి 25 (ఆంధ్రజ్యోతి): ప్రజాస్వామ్యంలో ఓటు హక్కు వజ్రాయుధం లాంటిదని, ప్రజాస్వామ్య మహా సౌధానికి పునాది అని, ప్రజలు తమ ఓటును వినియోగించుకోకపోయినా.. సరైన వ్యక్తులకు ఓటు వేయకపోయినా ప్రజాస్వామ్యం కుంటుపడుతుందని ఆర్డీవో బి పావని పేర్కొన్నారు. జాతీయ ఓటర్ల దినోత్సవం సందర్భంగా శనివారం అధికారులు, విద్యార్థులు ఆత్మకూరు పట్టణంలో ర్యాలీ నిర్వహించారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ అర్హులైన ప్రతిఒక్కరూ ఓటు నమోదు చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ గంగాప్రసాద్, తహసీల్దారు సుధీర్, వీఆర్వోలు, పలువురు విద్యార్థులు, పట్టణ ప్రజలు పాల్గొన్నారు.

●సంగం : స్థానిక తహసీల్దారు సోమ్లా నాయక్ ఆధ్వర్యంలో తహసీల్దారు కార్యాలయం నుంచి బస్టాండ్ వరకు ఓటుహక్కుపై అవగాహన ర్యాలీ నిర్వహించారు. అనంతరం బస్టాండ్‌లో విద్యార్థులచే మానవహారం ఏర్పాటుచేసి ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో పలువురు అధికారులు, రెవెన్యూ సిబ్బంది, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు. వెంగారెడ్డిపాళెంలో సర్పంచ్ ఆనం ప్రసాద్‌రెడ్డి ఆధ్వర్యంలో సీనియర్ సిటిజన్స్‌ను సత్కరించారు.

●అనంతసాగరం: అనంతసాగరంలో జాతీయ ఓటర్ల దినోత్సవ ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో తహసీల్దారు సుభాషిణి, గ్రంథాలయాధికారి నారాయణరావు, సచివాలయ ఉద్యోగులు, ఉపాధ్యాయులు, పాల్గొన్నారు.

●ఏఎస్ పేట: స్థానిక తహసీల్దారు కార్యాలయం నుంచి నగరఖానా సెంటర్ వరకు ర్యాలీ నిర్వహించారు. అనంతరం సీనియర్ సిటిజన్స్‌ను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తహసీల్దారు వెంకటేశ్వర్లు, ఆర్ఐ మస్తాన్‌వలీ, ఏఎస్ఓ రాజేంద్ర, వీఆర్వోలు పాల్గొన్నారు.

●ఉదయగిరి: స్థానిక మేకపాటి రాజమోహన్‌రెడ్డి ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో నియోజకవర్గ ఎన్నికల రిటర్నింగ్ అధికారి వెంకటరెడ్డి విద్యార్థులకు ఓటు హక్కు ప్రాధాన్యతను వివరించారు. అనంతరం ర్యాలీ చేపట్టి ప్రతిజ్ఞ చేయించారు. సీనియర్ సిటిజన్లను సన్మానించారు. వక్తృత్వ, వ్యాసరచన పోటీల్లో విజేతలైన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. అలాగే స్థానిక మేకపాటి గౌతంరెడ్డి ప్రభుత్వ వ్యవసాయ కళాశాలలో జాతీయ ఓటర్ల దినోత్సవం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో తహసీల్దారు సుభద్ర, ప్రిన్సిపాల్స్ ఎల్ నారాయణస్వామి, టీ గోపికృష్ణ, వైస్ ప్రిన్సిపాల్ ఏ నరసింహులు, ఆర్ఐ సురేంద్ర తదితరులు పాల్గొన్నారు.

●దుత్తలూరు: తహసీల్దారు వై నాగరాజు జాతీయ రహదారిపై విద్యార్థులచే మానవహారం ఏర్పాటుచేసి ప్రతిజ్ఞ చేయించారు. కార్యాలయంలో సీనియర్ సిటిజన్లను సన్మానించారు.

●సీతారామపురం: స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ కృష్ణారెడ్డి ఆధ్వర్యంలో ఓటుహక్కుపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. అనంతరం సీనియర్ సిటిజన్లను సన్మానించారు. ఈకార్యక్రమంలో ఆర్ఐ శ్రీనివాసులు, భాగ్యలక్ష్మి, సంగీత, వీఆర్వోలు మనోహర్, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

●కావలి: ఆర్డీవో ఎం. సన్నీవంశీక్రిష్ణ స్థానిక కార్యాలయం నుంచి రెవెన్యూ సిబ్బంది, బీఎల్వోలు, విద్యార్థులతో కలిసి ఉదయగిరి బ్రిడ్జి సెంటర్ వరకు అవగాహన ర్యాలీ చేపట్టారు. ఈ సందర్భంగా ఓటు విలువపై ప్రతిజ్ఞ చేయించారు. ఈ సందర్భంగా సీనియర్ ఓటర్లు కావలి రాములమ్మ, సిరిపురం చక్రపాణిలను సన్మానించారు. అనంతరం విద్యార్థులకు క్విజ్, వ్యాసరచన పోటీలు నిర్వహించి విజేతలకు ప్రశంసాపత్రాలు అందజేశారు. తహసీల్దార్ శ్రావణ్‌కుమార్, ఎలక్షన్ డీటీ నాగలక్ష్మి, కమిషనర్ శ్రావణ్‌కుమార్, బీఎల్వోలు పాల్గొన్నారు.

●బిట్రగుంట: తహసీల్దారు సురేష్‌బాబు స్థానిక రెవెన్యూ కార్యాలయం నుంచి కప్పరాళ్ల తిప్ప జాతీయ రహదారి వరకు ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో డిప్యూటీ తహసీల్దారు భరత్‌కుమార్, ఆర్ఐ రామకుమారి, టీడీపీ నేతలు నాగేశ్వరావు, సుధీర్‌బాబు, వీఆర్వోలు, వీపీవోలు, సచివాలయ సిబ్బంది ఉన్నారు.

●కందుకూరు: సబ్ కలెక్టరు తిరుమణి శ్రీపూజ ఆధ్వర్యంలో నిర్వహించిన ర్యాలీలో తహసీల్దారు ఇక్బాల్, మున్సిపల్ కమిషనర్ కె.అనూషతో రెవెన్యూ అధికారులు పాల్గొన్నారు. స్థానిక సబ్ కలెక్టరు కార్యాలయం నుంచి పోస్టాఫీసు సెంటర్ వరకు సాగిన ర్యాలీలో స్వయంగా సబ్ కలెక్టరు పాల్గొనటంతో పాటు పోస్టాఫీసు సెంటర్‌లో మానవహారం ఏర్పాటుచేసి ఓటర్ల దినోత్సవ ప్రతిజ్ఞ చేయించారు. కార్యక్రమంలో తహసీల్దారు ఇక్బాల్, మున్సిపల్ కమిషనర్ కె. అనూష తదితరులు పాల్గొన్నారు.

●వలేటివారిపాలెం: తహసీల్దార్ కార్యాలయంలో జాతీయ ఓటర్ల దినోత్సవం సందర్భంగా అధికారులు విద్యార్థులతో కలిసి ర్యాలీగా బస్టాండు సెంటరు వద్దకు చేరారు. మానవహారం నిర్వహించారు. అనంతరం కార్యాలయంలో సీనియర్ సిటిజన్ ఓటర్లు గుత్తా మహేశ్వరరావు, కొంకా వెంకటేశ్వర్లును తహసీల్దార్ అబ్దుల్‌అమీద్ సిబ్బందితో కలిసి శాలువాతో సత్కరించారు.

●లింగసముద్రం: కేఆర్ జడ్పీ హైస్కూల్‌లో జరిగిన జాతీయ ఓటర్ల దినోత్సవంలో ఇన్‌చార్జ్ తహసీల్దారు శ్రీనివాసులు పాల్గొన్నారు. ప్రతి ఒక్కరూ ఓటు హక్కు వినియోగించుకోవాలన్నారు. అనంతరం ముగ్గుల పోటీలు నిర్వహించి విజేతలకు బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో ఆర్ఐ రమణయ్య, హెచ్ఎం మాధవరావు తదితరులు పాల్గొన్నారు.


కావలి: సీనియర్ ఓటర్లను సన్మానిస్తున్న ఆర్డీవో తదితరులు



ఆత్మకూరు: ఓటుహక్కుపై అవగాహన ర్యాలీ నిర్వహిస్తున్న అధికారులు, విద్యార్థులు



ఉదయగిరిలో విద్యార్థులు, అధ్యాపకులతో ప్రతిజ్ఞ చేయిస్తున్న ఆర్వో వెంకటరెడ్డి


కందుకూరులో ప్రతిజ్ఞ చేస్తున్న సబ్ కలెక్టర్ తదితరులు

## ప్రభుత్వ పాఠశాలల తనిఖీ

చేజర్ల, జనవరి 25 (ఆంధ్రజ్యోతి): జిల్లా కలెక్టర్, ఆత్మకూరు ఆర్డీవో ఆదేశాలతో మండలంలోని 59 పాఠశాలలను మండల అధికారుల బృందం తనిఖీ చేశారు. తహసీల్దారు బి మురళి, డిప్యూటీ తహసీల్దారు ఆర్ మస్తానయ్యతో పాటు దాదాపు 10 మంది మంది అధికారులు వారికి కేటాయించిన పాఠశాలలను తనిఖీచేసి ఎంతమంది విద్యార్థులు ఉన్నారు. దీర్ఘకాలంగా పాఠశాల లకు రాకుండా ఉన్న విద్యార్థుల వివరాలను సేకరించారు. అదేవిధంగా తరగతుల వివరాలు, తాగునీటి సౌకర్యం తదితర వివరాలను సేకరించారు.

## ఉల్లాస్ కిట్‌ల పంపిణీ

ఏఎస్ పేట, జనవరి 25 (ఆంధ్రజ్యోతి): స్థానిక వెలుగు కార్యాలయంలో శనివారం ఉల్లాస్ కిట్స్ పంపిణీ కార్యక్రమం ఏపీఎం సతీష్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంఈవో డి సాయిప్రసాద్ ఉల్లాస్ కిట్లను మహిళలకు అందించారు. నిరక్షరాస్యులను అక్షరాస్యులుగా తీర్చి దిద్దడమే ఉల్లాస్ పథకం లక్ష్యమని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, మహిళలు పాల్గొన్నారు.

## ఉమ్మడి ప్రకాశం జిల్లా బాస్కెట్‌బాల్ జట్ల ఎంపిక

కందుకూరు, జనవరి 25(ఆంధ్రజ్యోతి): స్థానిక టీఆర్ఆర్ ప్రభుత్వ జూనియర్ కళాశాల క్రీడామైదానంలో శనివారం ఉమ్మడి ప్రకాశం జిల్లా అండర్-23 బాల,బాలికల బాస్కెట్‌బాల్ జట్ల ఎంపిక పోటీలు నిర్వహించారు. బాస్కెట్‌బాల్ అసోసియేషన్ జిల్లా కార్యదర్శి, కళాశాల పీడీ తొట్టెంపూడి సుబ్బారావు ఆధ్వర్యంలో జరిగిన ఎంపికకు జిల్లాలోని వివిధ ప్రాంతాల నుంచి క్రీడాకారులు పాల్గొన్నారు. ఎంపికైన జిల్లా జట్లు విజయవాడ మేరీ స్టెల్లా కాలేజీలో ఈ నెల 28 నుంచి 31 వరకు జరిగే అండర్- 23 రాష్ట్రస్థాయి పోటీలో పాల్గొంటారని తెలిపారు. ఎంపికైన క్రీడాకారులను కళాశాల ప్రిన్సిపాల్ నాగూర్‌వలీ అభినందించారు. కార్యక్రమంలో అసోసియేషన్ జిల్లా ప్రెసిడెంటు వలేటి రవీంద్ర, సయ్యద్ జిలానీబాషా పాల్గొన్నారు.

## శ్మశాన వాటికకు దారి కల్పించాలి

● తహసీల్దార్ కార్యాలయం ఎదుట గ్రామస్థుల ఆందోళన


ఆందోళన చేస్తున్న సీతారామపురం వాసులు

సీతారామపురం, జనవరి 25 (ఆంధ్రజ్యోతి): శ్మశాన వాటికకు దారి సౌకర్యం కల్పించాలని స్థానిక తహసీల్దార్ కార్యాలయం ఎదుట కోట వీధి, కురవ వీధి, అల్లిక వీధి, తోట వీధి, బెస్త కాలనీ వాసులు జనసేన మండల నాయకుడు భోగినేని కాశీ రత్తయ్య ఆధ్వర్యంలో శనివారం ఆందోళన చేశారు. అనంతరం తహసీల్దార్ కృష్ణారెడ్డికి వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మండలకేంద్రంలోని సర్వే నెంబరు 529-2 స్థలంలో గత 60 సంవత్సరాలుగా శ్మశాన వాటికను వినియోగిస్తున్నామని, ప్రస్తుతం శ్మశాన వాటిక ఆక్రమణకు గురవుతోందని, కనీసం మృతదేహాన్ని తీసుకువెళ్ళడానికి కూడా దారిలేని పరిస్థితులు నెలకొన్నాయని వాపోయారు. అధికారులు స్పందించి సర్వేచేసి రహదారి సౌకర్యం కల్పించాలని కోరారు. స్పందించిన తహసీల్దార్ పరిశీలించి, సర్వే చేయించి హద్దులు చూపిస్తామని హామీ ఇచ్చారు.

## పెట్రోలు బంకు నిర్మాణ పనుల అడ్డగింపు

కందుకూరు, జనవరి 25(ఆంధ్రజ్యోతి): స్థానిక తహసీల్దారు కార్యాలయం ప్రాంగణంలో ఐఓసీ ఆధ్వర్యంలో పెట్రోలు బంకు ఏర్పాటుకు శనివారం థర్డ్‌పార్టీ ప్రతినిధులు కొలతలు వేస్తున్నారు. విషయం తెలుసుకున్న మాజీఎమ్మెల్యే దివి శివరాం, నియోజకవర్గ అభివృద్ధి కమిటీ ప్రతినిధులు అక్కడికి వచ్చి అడ్డుకున్నారు. ఈసందర్భంగా వారు మాట్లాడారు. పదికి పైగా ప్రభుత్వ కార్యాలయాలు ఉన్న ప్రాంగణంలో పెట్రోలుబంకు ఏర్పాటు చేయనీయబోమని స్పష్టం చేశారు. తహసీల్దారుతో మాట్లాడి కొలతలు వేసేందుకు వచ్చిన థర్డ్‌పార్టీ సర్వేయర్లను వెనక్కు పంపించారు. అనంతరం తన నివాసంలో అత్యవసరంగా కందుకూరు నియోజకవర్గ అభివృద్ధి కమిటీ సమావేశం ఏర్పాటు చేసి పలు అంశాలపై చర్చించి తీర్మానాలు ఆమోదించారు. కార్యక్రమంలో అభివృద్ధి కమిటీ సభ్యులు పాలేటి కోటేశ్వరరావు, పొడపాటి శ్రీనివాసులు, తోకల వెంకటేశ్వర్లు, రాజేంద్ర బాబు, చింతరబోయిన నరేష్ సుభాను, నరసింగరావు పాల్గొన్నారు.

## మాలకొండ ఆదాయం రూ.7,67,112

వలేటివారిపాలెం, జనవరి 25 (ఆంధ్రజ్యోతి): మాలకొండ మాల్యాద్రి లక్ష్మీనృసింహస్వామికి శనివారం భక్తుల నుంచి రూ.7,67,112 ఆదాయం వచ్చినట్లు ఆలయ డిప్యూటీ కమిషనర్ కే.వీ సాగర్‌బాబు ఆదివారం ఓ ప్రకటనలో తెలిపారు. వివరాలిలా ఉన్నాయి. అష్టోత్తరం టిక్కెట్, కుంకుమార్చన, తలనీలాలు, వాహనపూజలు, ప్రత్యేకదర్శనం, స్థలపురాణం పుస్తకాల విక్రయం, రూములద్దెలు, లడ్డుప్రసాదం, అన్నదానం తదితరాలపై ఈ ఆదాయం వచ్చినట్లు పేర్కొన్నారు.

## స్వామివారిని దర్శించుకున్న సబ్ కలెక్టర్

మాలకొండ మాల్యాద్రి లక్ష్మీనృసింహస్వామి శనివారం సబ్ కలెక్టర్ తిరుమణి శ్రీపూజ దర్శించుకున్నారు. ఆలయ అధికారులు ఆమెకు ఘనంగా స్వాగతం పలికారు. గర్భగుడిలో ప్రధానన ఉప అర్చకులు గౌరీశంకర్ అష్టోత్తర ప్రత్యేక పూజలు చేసి శాలువాతో సన్మానించారు. ఆమె వెంట డిప్యూటీ కమీషనర్ సాగర్‌బాబు, తహసీల్దార్ అబ్దుల్‌అమీద్, ఎస్ఐ మరిదినాయుడు ఉన్నారు.

## వింజమూరు వాసికి డాక్టరేట్

వింజమూరు, జనవరి 25 (ఆంధ్రజ్యోతి): పట్టణంలోని పాతూరుకి చెందిన గడ్డం ఆంజనేయకుమార్‌కు తిరుపతి కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్ ఈఈ విభాగం పరిశోధన విభాగంలో డాక్టరేట్ ప్రకటించింది. దీంతో పట్టణ ప్రజలు ఆయనకు అభినందనలు తెలిపారు.

## గోడ పత్రిక ఆవిష్కరణ

వలేటివారిపాలెం, జనవరి 25 (ఆంధ్రజ్యోతి) నెల్లూరులో ఫిబ్రవరి 3న జరిగే సీపీఎం బహిరంగ సభను జయప్రదం చేయాలని కోరుతూ నాయకులు శనివారం వలేటివారిపాలెంలో వాల్‌పోస్టర్‌ను ఆవిష్కరించారు కార్యక్రమంలో కుమార్, మాదాల రమణయ్య, సాదు చెన్నకేశవులు, పార్లపల్లి చిరంజీవి పాల్గొన్నారు.

## ఉపాధి పనులు కల్పించాలి

కొండాపురం, జనవరి 25 (ఆంధ్రజ్యోతి): జాబ్‌కార్డు ఉన్న ప్రతి ఒక్కరికీ ఉపాధి పనులు కల్పించాలని ఏపీవో మురళీధర్ రావు తెలిపారు. ఎంపీడీవో కార్యాలయంలో శనివారం టీఏ, ఫీల్డ్ అసిస్టెంట్లతో జరిగిన సమీక్ష సమావేశంలో ఆయన మాట్లాడారు. అడిగిన ప్రతి ఒక్కరికీ పనులు కల్పించాలన్నారు. మరణించిన వ్యక్తుల జాబ్‌కార్డులు తొలగించాలన్నారు. తరచూ సమావేశాలు ఏర్పాటు చేసి ఉపాధి కూలీలకు అవగాహన కల్పించాలన్నారు.

## మెగా రక్తదాన శిబిరం

కావలి టౌన్, జనవరి 25 (ఆంధ్రజ్యోతి): గణతంత్ర దినోత్సవం పురస్కరించుకుని విట్స్ ఇంజనీరింగ్ కళాశాలలో ఎన్ఎస్ఎస్ యూనిట్ ఆధ్వర్యంలో శనివారం మెగా రక్తదాన శిబిరం నిర్వహించారు. ప్రిన్సిపాల్ శేషయ్య శిబిరాన్ని ప్రారంభించారు. 198 మంది విద్యార్థులు రక్తదానం చేశారు. రక్తసేకరణకు రెడ్‌క్రాస్, అభయ స్వచ్ఛంద సంస్థ, టీం సేవియర్స్ సహకారాన్ని అందించాయి. విట్స్ ఛైర్మన్ దొడ్ల విద్యాధర్ కుమార్ రెడ్డి రక్తదాతలను ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారి డాక్టర్ మధుకర్‌ను అభినందించారు.

## వీఆర్ కోట వీఆర్ఏ మృతి

లింగసముద్రం, జనవరి 25 (ఆంధ్రజ్యోతి): వీఆర్.కోట వీఆర్ఏ కామినేని మాలకొండయ్య (60) అనారోగ్యంతో శుక్రవారం మృతిచెందారు. విషయం తెలుసుకున్న ఇన్‌చార్జి తహసీల్దారు శ్రీనివాసులు శనివారం ఉదయం ఆర్ఐ రమణయ్య, వీఆర్ఓ పఠాన్ అమానుల్లాఖాన్‌తో గ్రామానికి వెళ్లి మాలకొండయ్య మృతదేహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో టీడీపీ నాయకులు బోయిళ్ల కొండప నాయుడు, వీఆర్ఏలు పాల్గొన్నారు.

## మృతదేహానికి రీపోస్టుమార్టం

కలిగిరి, జనవరి 25 (ఆంధ్రజ్యోతి): పెదకొండూరు పంచాయతీ అయ్యపరెడ్డి పాలెంలో ఖననం చేసిన మృతదేహాన్ని శనివారం రెవెన్యూ, పోలీసు సిబ్బంది సమక్షంలో వెలికితీయించి ఆత్మకూరు నుంచి వచ్చిన వైద్యులు దత్తప్రసాద్‌రెడ్డితో రీ పోస్టుమార్టం నిర్వహించారు. అనంతరం నమూనాలను ల్యాబ్‌కు పంపించారు. నివేదికల ఆధారంగా చర్యలు తీసుకుంటామని ఎస్ఐ ఉమాశంకర్ తెలిపారు. గోపి మృతిపై భార్య రమ్‌జాన్ అనుమానం వ్యక్తం చేస్తూ కలిగిరి పోలీస్ స్టేషన్‌లో ఈ నెల 19న ఫిర్యాదు చేశారు. ఈ మేరకు ఈ చర్యలు తీసుకున్నట్లు ఎస్ఐ చెప్పారు.

## మారంరెడ్డిపల్లిలో ఉచిత పశువైద్య శిబిరం

సీతారామపురం, జనవరి 25 (ఆంధ్రజ్యోతి): మండలంలోని మారంరెడ్డిపల్లి గ్రామ పంచాయతీలో శనివారం ఉచిత పశువైద్య శిబిరం నిర్వహించారు. ఈసందర్భంగా పశు వైద్యశాల సహాయ సంచాలకులు మాలాశ్రీ మాట్లాడుతూ ప్రభుత్వం అందించే సబ్సిడీ పథకాలతో పాటు వైద్యసేవలను పశుపోషకులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో మారంరెడ్డిపల్లి సర్పంచ్ గాజులపల్లి భారతమ్మ, టీడీపీ సీనియర్ నాయకుడు చంద్రరెడ్డి, ఏహెచ్ఏ కొండయ్య, మహేశ్వరి, శిల్పా, నరేష్ తదితరులు పాల్గొన్నారు.

## గాజు గ్లాసు గుర్తు కేటాయింపుపై జనసేన నేతల హర్షం

ఆత్మకూరు, జనవరి 25 (ఆంధ్రజ్యోతి): జనసేన పార్టీకి గాజు గ్లాసు గుర్తు కేటాయింపుపై జనసేన నేతలు, కార్యకర్తలు హర్షం వ్యక్తం చేశారు. ఆత్మకూరు పట్టణంలోని జనసేన కార్యాలయంలో శనివారం పలువురు జనసేన నేతలు, కార్యకర్తలు కేక్ కట్‌చేసి సంబరాలు జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు జెపి ప్రసాద్, భానుకిరణ్, పేమల సురేంద్ర, గడ్డం వంశీ, బత్తల వెంకటరమణ, దొరస్వామిశెట్టి తదితరులు పాల్గొన్నారు.

## ఇన్‌చార్జి తహసీల్దారుగా శ్రీనివాసులు

లింగసముద్రం, జనవరి 25 (ఆంధ్రజ్యోతి): మండల ఇన్‌చార్జి తహసీల్దారు శ్రీనివాసులును నియమిస్తూ కందుకూరు సబ్ కలెక్టర్ తిరుమణి శ్రీపూజ ఉత్తర్వులు జారీ చేశారు. మండల తహసీల్దారుగా పని చేస్తున్న ఎస్.సీతామహాలక్ష్మి అనారోగ్య పరిస్థితుల రీత్యా శనివారం నుండి సెలవుపై వెళ్లారు.

## వీఎస్‌యూ విద్యార్థులకు ఉత్తమ అవార్డులు

వెంకటాచలం, జనవరి 25(ఆంధ్రజ్యోతి): తిరుపతిలోని పద్మావతి మహిళా యూనివర్సిటీలో రెండు రోజులుగా జరిగిన అంతర్జాతీయ మైక్రో బయోవరల్డ్-2025 సదస్సులో విక్రమ సింహపురి యూనివర్సిటీ సత్తాచాటింది. వీఎస్‌యూ తరుపున ఫుడ్, బయోటెక్నాలజీ విభాగాల నుంచి పాల్గొన్న పరిశోధన విద్యార్థులు తమ ప్రతిభను చాటి ఉత్తమ అవార్డులు పొందారు. ఇది వమకెంతో గర్వకారణంగా ఉందని వీసీ ప్రొఫెసర్ విజయభాస్కర్‌రావు ప్రసంసించారు. ఫుడ్ టెక్నాలజీ విభాగానికి సంబంధించి డాక్టర్ ఎస్పీ సాయినాథ్ పర్యవేక్షణలో పరిశోధన విద్యార్థి డాక్టర్ జే నాగరాజు (ప్రిపరేషన్ ఆఫ్ మైక్రో సెల్యూలోస్ బేస్డ్ యాక్టివ్ ప్యాకేజింగ్ ఫిల్మ్ ఫ్యాబ్రికేషన్ ఫ్రమ్ టారో స్టార్చ్ ఫర్ ప్రిజర్వేషన్ ఆఫ్ ఫ్రూట్స్) అనే అంశంపై పరిశోధన పత్రాన్ని సమర్పించారు. బయోటెక్నాలజీ విభాగానికి సంబంధించి సీ కిరణ్మై పర్యవేక్షణలో పరిశోధన విద్యార్థి బీ కృష్ణ జస్వంత్ (న్యూట్ బేస్డ్ హైడ్రోపానిక్స్ ఫర్ చిలి కల్టివేషన్ ఏ స్టెప్ టవర్డ్స్ ఎఫెక్టింగ్ ఫార్మింగ్) అనే అంశంపై పరిశోధన పత్రాన్ని సమర్పించారు. వీరిద్దరికి ఉత్తమ పరిశోధన అవార్డులు లభించాయి. వారిని వీసీ ప్రత్యేకంగా అభినందించారు.

# ప్రజాస్వామ్యంలో ఓటు ఎంతో కీలకం : ఎస్పీ



ప్రతిజ్ఞ చేయిస్తున్న జిల్లా ఎస్పీ కృష్ణకాంత్

నెల్లూరు(క్రైం), జనవరి 25 (ఆంధ్రజ్యోతి): ప్రజాస్వామ్యంలో ఓటు ఎంతో కీలకమని జిల్లా ఎస్పీ జి కృష్ణకాంత్ తెలిపారు. జాతీయ ఓటర్ల దినోత్సవం సందర్భంగా జిల్లా పోలీసు కార్యాలయంలో శనివారం పోలీసు అధికారులు, సిబ్బందితో ప్రతిజ్ఞ చేయించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ స్వేచ్ఛాయుత వాతావరణంలో ఓటు హక్కు వినియోగించుకోవాలని తెలిపారు. జిల్లాలోని అన్ని పోలీసు స్టేషన్లలో పోలీసు అధికారులు, సిబ్బంది ప్రజలతో ఓటుహక్కుపై ప్రతిజ్ఞలు చేయించారన్నారు. కార్యక్రమంలో ఏఎస్పీలు సీహెచ్ సౌజన్య, మునిరాజ, ఎస్బీ డీఎస్పీ శ్రీనివాసరావు, ఏఆర్ డీఎస్పీ చంద్రమోహన్, ఏవో చంద్రమౌళి తదితరులు పాల్గొన్నారు.


● కోవూరు(ఆంధ్రజ్యోతి): ప్రజాస్వామ్యంలో ఓటే వజ్రాయుధం అని తెలుగుగంగ స్పెషల్ కలెక్టర్ మురళీ పేర్కొన్నారు. జాతీయ ఓటర్ల దినోత్సవం సందర్భంగా పట్టణంలో అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ యువతి యువకులు విధిగా ఓటు హక్కు పొందాలన్నారు. ఈ ప్రదర్శనలో తహసీల్దారు నిర్మలానందబాబా, తదితరులు పాల్గొన్నారు.

● వెంకటాచలం(ఆంధ్రజ్యోతి): ప్రజాస్వామ్యంలో ఓటు హక్కు కీలక పాత్ర పోషిస్తుందని వీఎస్‌యూ వీసీ ప్రొఫెసర్ సారంగం విజయభాస్కర్‌రావు పేర్కొన్నారు. మండలంలోని కాకుటూరు వద్ద ఉన్న వీఎస్‌యూలో ఎన్‌ఎస్‌ఎస్ ఆధ్వర్యంలో జాతీయ ఓటరు దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. విద్యార్థులచే ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో వర్సిటీ రిజిస్ట్రార్ డాక్టర్ కే.సునీత, కళాశాల ప్రిన్సిపాల్ సీహెచ్ విజయ, ఎన్‌ఎస్‌ఎస్ సమన్వయకర్త డాక్టర్ అల్లం ఉదయ్‌శంకర్ తదితరులు పాల్గొన్నారు.

● విడవలూరు(ఆంధ్రజ్యోతి): విడవలూరులో జడ్పీ ఉన్నత పాఠశాలలో జాతీయ ఓటరు దినోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా సీనియర్ ఓటర్లు జలదంకి రమణమూర్తి, కప్పల మస్తానయ్యలను సన్మానించారు. స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాల్లో ఓటరు దినోత్సవ వేడుకలు ప్రిన్సిపాల్ సుజాత ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమాల్లో తహసీల్దారు చంద్రశేఖర్, కళాశాల వైస్ ప్రిన్సిపాల్ మధు, వీఆర్వో దుర్గాప్రసాద్ తదితరలు పాల్గొన్నారు.

● తోటపల్లిగూడూరు(ఆంధ్రజ్యోతి): మండలంలో వాడవాడలా జాతీయ ఓటర్ల దినోత్సవం నిర్వహించి సీనియర్ ఓటర్లను సన్మానించారు. మహిళా ఓటర్లకు ముగ్గుల పోటీలు, యువ ఓటర్లకు వ్యాసరచన పోటీలు నిర్వహించి ఎన్నికల సంఘం ధ్రువీక రణ పత్రాలు, బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో తహసీల్దారు కృష్ణప్రసాద్, డిప్యూటీ తహసీల్దారు శివయ్య, సీనియర్ సహాయకులు వెంకటేష్, ఆర్ఐ ద్వారకానాథ్, పాల్గొన్నారు.

● మనుబోలు(ఆంధ్రజ్యోతి): మండలంలో జాతీయ ఓటర్ల దినోత్సవం నామమాత్రంగా నిర్వహించారు. బీఎల్‌వోలు మాత్రం ప్రభుత్వం అందించిన టీషర్టులు, టోపీలు ధరించి కనిపించారు.




కోవూరు : ర్యాలీ నిర్వహిస్తున్న టీజీపీ స్పెషల్ కలెక్టర్ మురళీ, తహసీల్దారు నిర్మలానందబాబా తదితరులు

● బుచ్చిరెడ్డిపాళెం(ఆంధ్రజ్యోతి): బుచ్చిరెడ్డిపాళెం తహసీల్దారు కార్యాలయంలో తహసీల్దారు వెంకటేశ్వర్లు పలువురు సీనియర్ ఓటర్లను సత్కరించారు. అనంతరం తహసీల్దారు కార్యాలయంలో నుంచి గిరిజాహాల్ సెంటర్ వరకు విద్యార్థులతో కలసి ర్యాలీ నిర్వహించి ఓటుహక్కుపై అవగాహన కల్పించారు.

● పొదలకూరు(ఆంధ్రజ్యోతి) : మండలంలోని డేగపూడి ప్రాథమిక పాఠశాలలో జాతీయ ఓటర్ల దినోత్సవం నిర్వహించారు. సీనియర్ ఓటర్లను సన్మానించి బహుమతులు అందజేశారు. నిజాయితీగా ఓటు హక్కు వినియోగిస్తామని అధికారులు, ఓటర్లచే ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి రత్నయ్య, టీడీపీ మండల ఉపాధ్యక్షుడు గంటా మల్లికార్జున్ యాదవ్, బీఎల్‌వో చాందిని, వీఆర్‌వో శంకరయ్య పాల్గొన్నారు.

## సాంకేతికపై అవగాహన పెంచుకోవాలి : కలెక్టర్



విద్యార్థినితో మాట్లాడుతున్న కలెక్టర్ ఆనంద్

నెల్లూరు(విద్య), జనవరి 25 (ఆంధ్రజ్యోతి): నేటి పోటీ ప్రపంచంలో విద్యార్థులు విద్యతోపాటు శాస్త్ర,సాంకేతిక విషయాలపై అవగాహన పెంచుకోవాలని జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్ అన్నారు. రెయిన్‌బో సీబీఎస్ఈ పాఠశాలలో శనివారం స్పెక్ట్రమ్-2025 ఎగ్జిబిషన్‌ను ఆయన ప్రారంభించారు. అనంతరం మాట్లాడుతూ సాంకేతిక రంగంలో భారత్ అగ్రగామిగా ఎదిగిందని తెలిపారు. విద్యార్థులు కూడా శాస్త్రవేత్తలను ఆదర్శంగా తీసుకుని దేశాభ్యున్నతికి కృషి చేయాలని తెలిపారు. అనంతరం ఎగ్జిబిషన్‌లో ఏర్పాటు చేసిన నమూనాలు, ప్రదర్శనలు, థీమ్స్‌ను కలెక్టర్ తిలకించి, విద్యార్థులతో ముచ్చటించారు. భోదనా సబ్జెక్టలతోపాటు రోబోటిక్స్, కామర్స్ అండ్ ట్రేడ్, ఇన్ఫినిటీ, స్పేస్, క్లైమేట్ చేంజ్, కనెక్షన్స్, ఆపరేషన్స్, సౌండ్స్, మెటీరియల్స్, డైవర్సిటీ అండ్ ఇన్నోవేషన్ డిస్కవరీ తదితర నమూనాలు ఎంతో బాగున్నాయని నిర్వాహకులను అభినందించారు. కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్ పద్మా సుబ్రహ్మణ్యం, ప్రిన్సిపాళ్లు అరుణ స్వయంప్రభ, అనీ గోపకుమార్, సురేఖారెడ్డి, పద్మజ, సిబ్బంది పాల్గొన్నారు.

## విజయ డెయిరీ బోర్డు డైరెక్టర్‌గా బాబిరెడ్డి



బాబిరెడ్డికి అభినందనలు తెలియజేస్తున్న చైర్మన్ కొండ్రెడ్డి, ఎండీ కృష్ణమోహన్ తదితరులు

నెల్లూరు (వెంకటేశ్వరపురం) జనవరి 25 (ఆంధ్రజ్యోతి) : విజయ డెయిరీ బోర్డు డైరెక్టర్‌గా టీపీ గూడూరు మండలం వరిగొండ పాల సొసైటీ అధ్యక్షుడు కోడూరు శ్రీనివాసులరెడ్డి అలియాస్ చిన్నబాబిరెడ్డిని ఎన్నుకున్నారు. శనివారం నగరంలోని వెంకటేశ్వరపురం విజయ డెయిరీలో జరిగిన పాలకవర్గ సమావేశంలో సభ్యులు ఆయన్ను ఎన్నుకుంటూ తీర్మానించారు. ఈ సందర్భంగా బాబిరెడ్డి మాట్లాడుతూ తాను ఏకగ్రీవంగా అయ్యేందుకు సహకరించిన సర్వేపల్లి ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డికి కృతజ్ఞతలు తెలుపుతున్నామన్నారు. అనంతరం బాబిరెడ్డికి డెయిరీ చైర్మన్ కొండ్రెడ్డి రంగారెడ్డి, ఎండీ పీ.సీ.కృష్ణమోహన్, ఇతర బోర్డు సభ్యులు అభినందనలు తెలియజేశారు.

## 2 నుంచి కల్యాణ వేంకటేశ్వరుడి బ్రహ్మోత్సవాలు

పొదలకూరు, జనవరి 25 (ఆంధ్రజ్యోతి) : పట్టణంలోని అయ్యప్పనగర్‌లోని వెలసి ఉన్న శ్రీదేవి భూదేవి సమేత కల్యాణ వేంకటేశ్వర స్వామి ఆలయ ద్వితీయ వార్షిక బ్రహ్మోత్సవాలు ఫిబ్రవరి 2 నుంచి 8వ తేదీ వరకు నిర్వహించనున్నట్లు నిర్వాహకులు తెలిపారు. ఈ మేరకు శనివారం ఆలయంలో బ్రహ్మోత్సవాల గోడపత్రిక ఆవిష్కరించారు. ఉత్సవాల్లో భాగంగా 3న పెద్దశేషవాహనం, రాత్రి చిన్నశేషవాహన సేవ, 4న సూర్యప్రభ వాహనసేవ, రాత్రి చంద్రప్రభ వాహనసేవ, 5న హనుమంత వాహన సేవ, రాత్రి గరుడ వాహనసేవ, 6న హంస వాహనంసేవ, సాయంత్రం శ్రీదేవి భూదేవి సమేత కల్యాణ వేంకటేశ్వరస్వామి కల్యాణ మహోత్సవం, రాత్రి గజవాహన సేవ, 7న వసంతోత్సవం, సాయంత్రం అశ్వవాహనసేవ, 8న ఉదయం చక్రస్నానం, ఏకాంత సేవ, అనంతరం పండరి భజన, అన్నదాన కార్యక్రమాలు ఉంటాయని ఆలయ కమిటీ చైర్మన్ బోయిళ్ల మాలకొండరెడ్డి, కార్యక్రమ నిర్వాహకులు అల్లూరి రమణయ్యస్వామి తెలిపారు. ఈ కార్యక్రమంలో భక్తులు పాల్గొని స్వామివారిని దర్శించుకుని తీర్థప్రసాదాలు స్వీకరించాలని కోరారు.

## త్వరలో జగన్‌రెడ్డి జైలుకు వెళ్లడం ఖాయం : సురేష్

వెంకటాచలం, జనవరి 25 (ఆంధ్రజ్యోతి) : మాజీ సీఎం జగన్‌మోహన్‌రెడ్డి త్వరలో జైలుకు వెళ్లడం ఖాయమని జనసేన పార్టీ సర్వేపల్లి నియోజకవర్గ సమన్వయకర్త బొబ్బేపల్లి సురేష్‌నాయుడు విమర్శించారు. వెంకటాచలంలోని ఆ పార్టీ కార్యాలయంలో శనివారం ఆయన విలేకర్ల సమావేశంలో మాట్లాడారు. గత సార్వత్రిక ఎన్నికలకు ముందు తమ పార్టీ అధినేత, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ఎన్నికల తర్వాత వైసీపీ పూర్తిగా కనుమరుగవుతుందని చెప్పిన మాటలు నిజమవుతున్నాయన్నారు. ఏ-2గా ఉన్న విజయసాయిరెడ్డి తన రాజ్యసభ పదవికి రాజీనామా చేశారని, గత వైసీపీ పాలనలో జగన్‌రెడ్డితో కలిసి చేసిన పాపాలు ఇప్పుడు శాపాలుగా మారాయని ఎద్దేవా చేశారు. త్వరలో వైసీపీ తుడిచిపెట్టుకొని పోతుందన్నారు. డైమండ్ రాణి రోజా నోరు అదుపులో పెట్టుకోవాలని, ఆమె చేసిన పాపాలు కూడా పండే రోజులు దగ్గరలోనే ఉన్నాయన్నారు. గత వైసీపీ హయంలో చేసిన అవినీతి, అక్రమాలు ఒక్కొక్కటిగా బట్టబయలు అవుతున్నాయన్నారు.

## సామాన్యులకు అండగా జనసేన

నెల్లూరు(స్టోన్‌హౌస్‌పేట), జనవరి 25 (ఆంధ్రజ్యోతి): సామాన్యులకు అండగా జనసేన ఉంటుందని ఆపార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి గునుకుల కిషోర్ తెలిపారు. జనసేన జిల్లా కార్యాలయంలో శనివారం జనవాణి కార్యక్రమంలో భాగంగా ప్రజల నుంచి అర్జీలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి బుధ, శనివారాల్లో జనవాణి కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహిస్తున్నా మని, ఇప్పటి వరకు ఎంతోమంది సమస్యలు పరిష్కరించామన్నారు. కార్యక్రమంలో కార్యాలయ ఇన్‌చార్జి జమీర్, నాయకులు కరీం, పవన్‌యాదవ్, తదితరులు పాల్గొన్నారు.

### బాలకృష్ణకు పద్మభూషణ్‌పై హర్షం

నెల్లూరు (వైద్యం) జనవరి 25 (ఆంధ్రజ్యోతి) : సినీహీరో, హిందూపురం ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణకు కేంద్ర ప్రభుత్వం పద్మభూషణ్ ప్రకటించడంపై నుడా చైర్మన్ కోటంరెడ్డి శ్రీనివాసులరెడ్డి శనివారం ఓ ప్రకటనలో హర్షం వ్యక్తం చేశారు. నటసింహం బాలయ్యబాబు తన నటన ద్వారా ఎంతోమంది అభిమానులను సొంతం చేసుకున్నారన్నారు. అంతటి హీరోకు అరుదైన గౌరవం దక్కడం అభినందనీయమని ఆయన పేర్కొన్నారు.

### సంతపేట ఇన్‌స్పెక్టర్ బాధ్యతల స్వీకరణ

నెల్లూరు(క్రైం), జనవరి 25 (ఆంధ్రజ్యోతి): సంతపేట పోలీస్ ఇన్‌స్పెక్టర్‌గా జీ దశరధరామారావు శనివారం బాధ్యతలు స్వీకరించారు. అనంతరం ఆయన ఎస్పీ జీ కృష్ణకాంత్, నగర డీఎస్పీ పీ సింధుప్రియను మర్యాదపూర్వకంగా కలిశారు.

### జీవిత బీమాపై అవగాహన ర్యాలీ

నెల్లూరు(స్టోన్‌హౌస్‌పేట), జనవరి 25 (ఆంధ్రజ్యోతి): జీవిత బీమాపై అవగాహన కల్పిస్తూ నగరంలో టాటా ఏఐఏ సీనియర్ లీడర్లు, ఏజెంట్లు శనివారం భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీ వీఆర్‌సీ నుంచి గాంధీబొమ్మ, కనకమహల్ మీదుగా వీఆర్సీ వరకు కొనసాగింది. చిల్డ్రన్స్‌పార్క్, ఆర్ఎస్ఎస్ హైస్కూల్, ఏసీ సుబ్బారెడ్డి స్టేడియం, వీఆర్సీ మైదానం వాకర్స్, క్రీడాకారులు ర్యాలీలో పాల్గొన్నారు. సీనియర్ బిజినెస్ అసోసియేట్ తిప్పిరెడ్డి భాస్కర్ రెడ్డి తదితరులు మాట్లాడారు.

### 'పది' విద్యార్థులకు విద్యా సామగ్రి పంపిణీ

మనుబోలు, జనవరి 25(ఆంధ్రజ్యోతి): మండలంలోని బద్దెవోలు ఉన్నత పాఠశాలలో పదవ తరగతి విద్యార్థులకు శనివారం యూటీఎఫ్ నాయకులు విద్యా సామగ్రి పంపిణీ చేశారు. యూటీఎఫ్ జిల్లా నాయకుడు అనిల్‌కుమార్ ఆధ్వర్యంలో దాతలు ప్రభాకర్, ఎస్కే, రియాజ్ వీటిని అందించారు. దాతల చేయూతను అందిపుచ్చుకుని విద్యార్థులు ఉన్నతంగా రాణించాలని పాఠశాల హెచ్‌ఎం సురేష్‌కుమార్ విద్యార్థులకు సూచించారు. అనంతరం దాతలకు, అనిల్ కుమార్‌కు ఆయన ధన్యవాదాలు తెలిపారు.

## నగర నేతలతో మంత్రి నారాయణ సమావేశం



విజయవాడ క్యాంపు కార్యాలయంలో నగర నేతలతో సమీక్షిస్తున్న మంత్రి పొంగూరు నారాయణ

నెల్లూరు(క్రైం), జనవరి 25 (ఆంధ్రజ్యోతి): విజయవాడలోని తన క్యాంపు కార్యాలయంలో మంత్రి పొంగూరు నారాయణ శనివారం నెల్లూరు నగర నియోజకవర్గ టీడీపీ నేతలతో సమావేశం నిర్వహించారు. నగర నియోజకవర్గంలో 1,55,278 సభ్యత్వాలు నమోదు చేసి, రాష్ట్రంలో మొదటిస్థానంలో నిలవడంపై నాయకులను మంత్రి అభినందించారు. నియోజకవర్గం అభివృద్ధి, పార్టీని మరింత బలోపేతం చేయడంపై నేతలకు మంత్రి దిశానిర్దేశం చేశారు. ఈ సందర్భంగా నారాయణ మాట్లాడుతూ నియోజకవర్గ ప్రజలకు ఎలాంటి సమస్య వచ్చినా వెంటనే పరిష్కరించేలా చర్యలు తీసుకుంటామన్నారు. ఈ సమావేశంలో నగర నియోజకవర్గంలోని డివిజన్ ఇన్‌చార్జిలు, క్లస్టర్ ఇన్‌చార్జిలు పాల్గొన్నారు.

## నుడా నిధుల సమానంగా పంచాలి

బుచ్చిరెడ్డిపాళెం, జనవరి 25 (ఆంధ్రజ్యోతి): నుడా నిధులు కౌన్సిలర్లందరికీ సమానంగా పంచాలని 16వ వార్డు వైసీపీ కౌన్సిలర్ బిట్రగుంట ప్రమీలమ్మ కోరారు. శనివారం బుచ్చి నగర పంచాయతీ కౌన్సిల్ హాల్లో చైర్‌పర్సన్ మోర్ల సుప్రజ అధ్యక్షతన కమిషనర్ ఎల్. చంద్రశేఖర్‌రెడ్డి ఆధ్వర్యంలో నుడా నిధుల పందేరంపై నిర్వహించిన సమావేశంలో 16వ వార్డు కౌన్సిలర్ ఈ సలహా ఇచ్చారు. గత వారం క్రితం బుచ్చి మున్సిపాలిటీ అభివృద్ధికి నుడా నుంచి రూ.కోటి నిధులు వచ్చాయి. ఈ నిధులు కేటాయింపులు చేపట్టారు. దీనిపై పలువురు కౌన్సిలర్లు విబేధించడంతో 1 నుంచి 10 వార్డులకు వార్డుకు రూ.10 లక్షలు తీసుకోవాలని, మరోసారి వచ్చే రూ.కోటి 11 నుంచి 20వ వార్డులకు ఇస్తామన్నారు. దీనిపై 17వ వార్డు టీడీపీ కౌన్సిలర్ తాళ్ల వైష్ణవి మాట్లాడుతూ ఇప్పుడు 11 నుంచి 20 వవార్డు వరకు రూ.కోటి ఇచ్చి తరువాత వచ్చే నిధులు 1నుంచి 10 వార్డులకు ఇవ్వాలని సూచించారు. దీంతో పొత్తులు కుదరలేదు. ఇక చేసేది లేక కౌన్సిల్ సమావేశం ముగించారు.

## పారిశుధ్య పనుల్లో సమస్యలుంటే చెప్పండి



పారిశుధ్య పనలు పరిశీలిస్తున్న రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి

నెల్లూరురూరల్, జనవరి 25 (ఆంధ్రజ్యోతి): పారిశుధ్య పనుల్లో ఎక్కడైనా సమస్యలు తలెత్తితే ఆ ప్రాంత ప్రజలు తనకు తెలియచేయాలని నెల్లూరు రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి అన్నారు. శనివారం 30వ డివిజన్ చాణిక్యపురికాలనీలో పారిశుధ్య పనులను ఆయన పరిశీలించారు. దోమలను నిలువరించే క్రమంలో యుద్ధప్రాతిపదికన పనులు చేస్తున్నామని చెప్పారు. శానిటేషన్ అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరించినా, పనులు చేయకపోయినా తనకు సమాచారం ఇవ్వాలన్నారు. నిర్ల క్ష్యంగా వ్యవహరించే అధికారులపై కఠిన చర్యలుంటాయని తెలిపారు.

## నేరాల నియంత్రణలో నిఘా కీలకం

ముత్తుకూరు, జనవరి 25 (ఆంధ్రజ్యోతి) : నేరాల నియంత్రణలో సీసీ కెమెరాల నిఘా నేత్రం కీలకమని నెల్లూరు రూరల్ డీఎస్పీ ఘట్టమనేని శ్రీనివాసులు తెలిపారు. ముత్తుకూరు పోలీస్‌స్టేషన్‌లో నూతనంగా ఏర్పాటు చేసిన సీసీ కెమెరాల కంట్రోల్ రూమ్‌ను శనివారం ఆయన పరిశీలించారు. ఆయన మాట్లాడుతూ అనుమానితుల సంచారం, నేరాలలో కీలక సాక్ష్యాలకు సీసీ కెమెరాల నిఘా ఉపయోగంగా ఉంటుందన్నారు. స్టేషన్‌లోని కేసులు వివరాలు రికార్డులను పరిశీలించారు. ముత్తుకూరు స్టేషన్ పరిధిలోని ఓ ఎస్సీ ఎస్టీ కేసు విషయంలో విచారణ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కృష్ణపట్నం సీఐ రవినాయక్, ఎస్ఐలు విశ్వనాథరెడ్డి, శ్రీనివాసులురెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## బీజేపీ జిల్లా అధ్యక్షుడికి సన్మానం

నెల్లూరు(స్టోన్‌హౌస్‌పేట), జనవరి 25 (ఆంధ్రజ్యోతి): బీజేపీ జిల్లా అధ్యక్షుడు వంశీధర్‌రెడ్డిని ఆ పార్టీ జిల్లా కార్యాలయంలో శనివారం జనతా ఫౌండేషన్ చైర్మన్ దాసరి ప్రసాద్ ఘనంగా సత్కారించారు. ఈ సందర్భంగా ప్రసాద్ మాట్లాడుతూ వంశీధర్‌రెడ్డి నాయకత్వంలో బీజేపీ జిల్లాలో కొత్త శక్తిని సంతరించుకొని, గ్రామస్థాయి వరకు పటిష్టమైన శక్తిగా ఎదుగుతుందన్నారు. కార్యక్రమంలో ఫౌండేషన్ సభ్యులు పులి మనోజ్, నరసింహ, రాజా, ఎన్ అంకయ్య, తదితరులు పాల్గొన్నారు.

## మండల సమావేశానికి అధికారులు రావాలి

తోటపల్లిగూడూరు, జనవరి 25 (ఆంధ్రజ్యోతి) : మండల సర్వసభ్య సమావేశానికి అన్ని శాఖల అధికారులు తప్పనిసరిగా హాజరుకావాలని నరుకూరు ఎంపీటీసీ కొణతం రఘుబాబు కోరారు. ఎంపీపీ ఉప్పల స్వర్ణలత ఆధ్వర్యంలో ఎంపీడీవో వెంకటేశ్వర్లు అధ్యక్షతన శనివారం మండల సమావేశం జరిగింది. ఈ సమావేశానికి పలువురు అధికారులు డుమ్మాకొట్టారు. దీంతో వారికి నోటీసులు ఇచ్చి సమావేశాలకు సక్రమంగా హాజరయ్యేలా చర్యలు తీసుకుంటామని ఎంపీడీవో తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచులు, ఎంపీటీసీలు, తదితరులు పాల్గొన్నారు.

## ప్రియురాలితో పెళ్లి కాలేదని.. ఆమె తండ్రిని చంపిన ప్రియుడు

నెల్లూరు(క్రైం), జనవరి 25 (ఆంధ్రజ్యోతి): ప్రియురాలితో పెళ్లికాకపోవడానికి అమె తండ్రే కారణమని భావించిన ప్రియుడు అతడ్ని దారుణంగా హత్య చేశాడు.ఈ ఘటన నగరంలోని శ్రీనివాసనగర్‌లో శనివారం రాత్రి చోటుచేసుకుంది. పోలీసుల కథనం మేరకు, నగరంలోని జాకీర్‌హుస్సేన్‌నగర్‌కి చెందిన మహబూబ్‌బా షా(54)-కరీమున్నీసా దంపతులు. వారికి ఓ కుమార్తె ఉంది. మహబూబ్‌బాషా బిస్కెట్లు, రొట్టెలు తయారుచేసి బేకరీలకు సరఫరా చేసేవాడు. ఆయన కుమార్తె అదే ప్రాంతానికి చెందిన షాహీద్ కొన్నేళ్లుగా ప్రేమించుకుం టున్నారు. దీంతో వారిరువురి పెద్దలు వారికి పెళ్లి చేసేందుకు ఏడాదిన్నర కిందట నిశ్చితార్థం చేసుకున్నారు. అయితే షాహీద్ పనులకు వెళ్లకుండా స్నేహితులతో జులాయిగా తిరుగుతుండటంతో కుమార్తెను ఇచ్చి వివాహం చేసేందుకు మహబూబ్‌బాషా నిరాకరించాడు. ప్రియురాలితో పెళ్లిచేయాలని పలుమార్లు మహబూబ్‌బాషా ను షాహీద్ ప్రాధేయపడినా, పలువురి ద్వారా ఒత్తిడి తెచ్చినా ఫలితం లేకుండా పోయింది. దీంతో అతడిపై కక్ష పెంచుకున్న షాహీద్ ఎలాగైనా అడ్డు తొలగించాలను కున్నాడు. ఈ క్రమంలో శనివారం సాయంత్రం మహబూబ్‌బాషా పనిమీద శ్రీనివాసనగర్‌కి వెళ్లారు. అక్కడ నుంచి తిరిగి ఇంటికి వెళ్తుండగా షాహీద్ అతడ్ని అడ్డుకొని కత్తితో విచక్షణారహితంగా పొడిచి పరారయ్యాడు. తీవ్రగాయాలైన మహబూబ్‌బాషాను స్థానికులు చికిత్స నిమిత్తం నగరంలోని రామచంద్రారెడ్డి ప్రజా వైద్యశాలకు తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ మృతిచెందాడు. సమాచారం అందుకున్న నవాబుపేట ఇన్‌స్పెక్టర్ అన్వర్‌బాషా వైద్యశాలకు చేరుకొని మృతదేహాన్ని పరిశీలించారు. పోస్టుమార్టం నిమిత్తం మృతదేహాన్ని జీజీహెచ్‌కి తరలించారు. కరీమున్నీసా ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేశారు. నిందితుడు షాహీద్‌ను పోలీసులు అదుపులోకి తీసుకున్నట్లు సమాచారం.

## నేత్రపర్వంగా ఊంజల్‌సేవ



ఊంజల్ సేవ నిర్వహిస్తున్న అర్చకులు

రాపూరు, జనవరి 25 (ఆంధ్రజ్యోతి): మండలంలోని పెంచలకోన క్షేత్రంలో పెనుశిల లక్ష్మీ నరసింహస్వామి, ఆదిలక్ష్మీదేవి, చెంచులక్ష్మీ దేవికి ఊంజల్‌సేవను శనివారం ఘనంగా నిర్వహించారు. ఉత్సవమూర్తులను అలంకార మండపానికి తీసుకొచ్చి అక్కడ తిరుచ్చిపై కొలువుదీర్చారు. ఆభరణాలు, పుష్పాలతో శోభాయమానంగా అలంకరించారు. అనంతరం సహస్ర దీపాలంకరణ మండపంలో ఊంజల్ సేవ నిర్వహించారు. నిత్య కల్యాణ మండపంలో స్వామి, అమ్మవార్ల కల్యాణాన్ని వేడుకగా జరిపారు.

## 'మావోయిస్టులతో చర్చలు జరపాలి'

నెల్లూరు (సాంస్కృతికం) జనవరి 25 (ఆంధ్రజ్యోతి) : పర్యావరణ విధ్వంసాన్ని ఆపి, మావోయిస్టులతో చర్చలు జరపాలని పౌర హక్కుల సంఘం జిల్లా కార్యదర్శి ఎల్లంకి వెంకటేశ్వర్లు, జిల్లా కార్యదర్శి ఆర్. శ్రీనివాసులు, ఆదివాసీ, హక్కుల పోరాట సంఘీభావ వేదిక రాష్ట్ర కోకన్వీనర్ జె.బాబు డిమాండ్ చేశారు. శనివారం వారు విలేకరులతో మాట్లాడుతూ ఛత్తీస్‌ఘడ్-ఒడిస్సా బార్డర్‌లో జరిగిన ఎన్‌కౌంటర్‌ను వారు ఖండించారు. ప్రభుత్వం ఇకనైనా దండకారణ్యంలో ఆదివాసులపై జరుగుతు న్న మారణకాండను ఆపాలని డిమాండ్ చేశారు.



నగరంలోని ఏసీ సుబ్బారెడ్డి స్టేడియంలో శనివారం జరిగిన డాక్టర్ కిషోర్ రత్నం థింక్స్ నెక్స్ట్ ఒలింపియాడ్ స్కూల్ వార్షిక క్రీడోత్సవాల్లో పాల్గొన్న ప్రముఖులు

### గర్భిణులకు నిత్యావసరాల పంపిణీ

ఇందుకూరుపేట, జనవరి 25 (ఆంధ్రజ్యోతి): మండంలోని కొత్తూరులో రక్తహీనతతో బాధపడుతున్న నలుగురు పేద గర్భిణులు, ఒక బాలింతకు నిత్యావసరాలు, చీరతో కూడిన కిట్టును శనివారం దాతలు అందజేశారు. దివంగత బూదూరు సుకృత జ్ఞాపకార్థం దాత అరవ మహేష్‌కుమార్, అనిత దంపతులు చేపట్టిన ఈ కార్యక్రమంలో ఏపీ హంస జిల్లా అధ్యక్షుడు చేజర్ల సుధాకర్‌రావు, వైద్యాధికారి డాక్టర్ కిషోర్‌కుమార్, ఎస్టీవోయూ వీ.రమణరావు, సీహెచ్‌వోలు సాయిశార్వాణి, విజయరాణి, సచివాలయం హెల్త్ సెక్రటరీలు సుజాత, యానాదమ్మ, పాల్గొన్నారు.

### సౌర విద్యుత్‌పై అవగాహన

బుచ్చిరెడ్డిపాళెం, జనవరి 25 (ఆంధ్రజ్యోతి): గృహాలకు పీఎం సౌర ఘర్ విద్యుత్ పథకంపై స్థానిక వెలుగు కార్యాలయంలో శనివారం అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సదస్సులో సోలార్ విద్యుత్ ఏర్పాటుకు ప్రభుత్వ సహకారం, ఉచితం, రాయితీలు, సౌర విద్యుత్ వల్ల కలిగే ప్రయోజనాలు, ఆదా, ఖర్చులపై వివరించారు. ఈ కార్యక్రమంలో బుచ్చి రూరల్ ఏపీఎం శ్రీనివాసులు, దామరమడుగు ఏపీఎం దొరసానమ్మ పాల్గొన్నారు.

### 1న గణపతి సచ్చిదానంద యాత్ర

నెల్లూరు (సాంస్కృతికం) : మైసూరు దత్తపీఠాధీశ్వరులు గణపతి సచ్చిదానంద స్వామీజీ ఫిబ్రవరి ఒకటిన నెల్లూరుకు వస్తున్నారని శ్రీగణపతి సచ్చిదానంద జ్ఞాన బోధ ట్రస్ట్ ఒక ప్రకటనలో తెలిపింది. నాలుగో తేదీ వరకు వివిధ కార్యక్రమాల్లో పాల్గొంటారని తెలిపింది.

### కమనీయం వేంకటేశ్వరుడి కల్యాణం

నెల్లూరు (సాంస్కృతికం) : నగరంలోని వేదాయపాలెం వేదగణపతి ఆలయం వద్ద శనివారం రాత్రి శ్రీదేవి, భూదేవి సమేత వేంకటేశ్వర కల్యాణం వైభవంగా జరిగింది. ఈ కార్యక్రమం సింహపురి గణేష్ ఉత్సవ ట్రస్ట్, వేదగణపతి ఆలయ భక్తుల ఆధ్వర్యంలో జరిగింది. నగర ప్రముఖులు పలువురు పాల్గొన్నారు.

### అనికేపల్లిలో పశు వైద్య శిబిరం

వెంకటాచలం : అనికేపల్లిలో శనివారం పశు సంవర్ధక శాఖ ఆధ్వర్యంలో పశు వైద్య శిబిరం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పశుసంవర్ధక శాఖ డీడీ నాగమణి, ఏడీ గురువారెడ్డి, వీఏఎస్ రామచంద్రారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

### ట్రాఫిక్ నిబంధనలు పాటించాలి

రాపూరు : వాహనదారులు ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని రాపూరు ఎస్ఐ వెంకటరాజేష్ తెలిపారు. స్థానిక మద్దెలమడుగు కూడలి వద్ద ఉన్న మహావిష్ణు ఆలయం వద్ద వాహనాలను తనిఖీ చేశారు. డ్రైవింగ్ లైసెన్స్, రిజిస్ట్రేషన్ పత్రాలు లేని వాహనాలకు జరిమానా విధించారు.

### చెన్నకేశవుడికి ప్రత్యేక పూజలు

మనుబోలు,జనవరి 25(ఆంధ్రజ్యోతి): స్థానిక అంబేడ్కర్ నగర్‌లో వెలసిఉన్న శ్రీదేవి, భూదేవి సమేత చెన్నకేశవాలయంలో శనివారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమాలకు జిట్టా శంకర్, శ్యామల దంపతులు ఉభయదాతలుగా వ్యవహరించారు. అనంతరం భక్తులకు తీర్థ, ప్రసాదాలు అందజేశారు.

### రేపు డయల్ యువర్ డీఎం

నెల్లూరు(స్టోన్‌హౌస్‌పేట), జనవరి 25 (ఆంధ్రజ్యోతి): ఆర్టీసీ నెల్లూరు వన్‌డిపో పరిధిలో ప్రయాణికులకు మెరుగైన సేవలు అందించుటకు ప్రజల నుంచి సలహాలు కోరుతూ ఈనెల 27న డయల్ యువర్ డీఎం కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు డీఎం మురళీకృష్ణ శనివారం ఓ ప్రకటనలో తెలిపారు. ఆరోజు సాయంత్రం 4 నుంచి 5 గంటలోపు 99592 25641 నంబరుకు ఫోన్ చేయాలని తెలిపారు.



# కసిరెడ్డి ఖలేజా

- ఇండో-పాక్ యుద్ధంలో అసువులు బాసిన ఎస్వీయూ పూర్వ విద్యార్థి
- ఆయన స్మృత్యర్థం ఎస్వీయూలో విగ్రహం

**శ్రీవేంకటేశ్వర విశ్వవిద్యాలయ ఆవరణలో ఖాకీ దుస్తులు, తిరిగిన మీసాలు, చక్కని ముక్కు, ముఖవర్చస్సుతో ఒక చిన్న విగ్రహం (హాఫ్ బాడీ) కనిపిస్తుంటుంది. యూనివర్సిటీలో ఇలాంటి విగ్రహం ఎందుకు ఉందా? అని కొందరికి సందేహం కలగవచ్చు. దేశం కోసం ప్రాణత్యాగం చేసిన ఎస్వీయూ పూర్వ విద్యార్థి కసిరెడ్డి బలరాం రెడ్డి సేవలకు గుర్తుగా ఏర్పాటు చేసిన విగ్రహం అది.** అది 1965. భారత్-పాకిస్తాన్ సరిహద్దు వద్ద జరిగిన చిన్నతగాదాలు తారాస్థాయికి చేరుకోవడంతో ఇండో-పాక్ యుద్ధం జరిగింది. దీనినే రెండవ కాశ్మీర్ యుద్ధం అని కూడా పిలుస్తారు. ఆ యుద్ధంలో ఓ బెటాలియన్‌కు ఫార్వార్డ్ ఆఫీసర్‌గా ముందుండి నిలిచిన ఎస్వీయూ పూర్వ విద్యార్థి వీరమరణం పొందారు.అతడే కసిరెడ్డి బలరామ్ రెడ్డి. ఆదివారం రిపబ్లిక్ డేను పురస్కరించుకుని ఎస్వీయూ విద్యార్థిగా ఆయన వ్యక్తిత్వం, కుటుంబ నేపథ్యం, చనిపోయిన అనంతరం ప్రముఖుల సంతాప సందేశాలను ఎస్వీయూ కాలేజ్ ప్రిన్సిపాల్‌గా పనిచేసిన డాక్టర్ కె.నీలకంఠం రాసిన మెమొరీస్ ఆధారంగా ప్రత్యేక కథనం..

- తిరుపతి, ఆంధ్రజ్యోతి




ఇటీవల తిరుపతికి వచ్చిన కసిరెడ్డి కుటుంబ సభ్యులు ఎస్వీయూలోని ఆయన విగ్రహం ముందు తీసుకున్న ఫొటో

### ఇదీ కసిరెడ్డి నేపథ్యం

కసిరెడ్డి నరసారెడ్డి, సుబ్బమ్మ దంపతులకు 1938 డిసెంబరు 2న కడప జిల్లా రాజంపేట సమీపంలోని కొండపల్లి గ్రామంలో జన్మించారు. కసిరెడ్డి వంశీయులకు స్థానికంగా మంచి గుర్తింపు ఉంది. రాజంపేట, మదనపల్లిలో ప్రాథమికోన్నత విద్యను పూర్తి చేసి, తిరుపతి ఎస్వీ ఆర్ట్స్ కాలేజీలో డిగ్రీ చేరారు. అనంతరం ఎస్వీ యూనివర్సిటీలో పీజీ (ఎకనామిక్స్)లో చేరారు. సైన్యంలో చేరి దేశానికి సేవ చేయాలని నిర్ణయించుకుని 1963లో పీజీ విద్యను మధ్యలోనే వదిలిపెట్టి ఆర్మీలో చేరారు. విద్యార్థి దశలో అన్ని రకాల క్రీడల్లో బాగా రాణించేవారు.ఎన్సీసీ సభ్యుడిగా యువ నాయకత్వ లక్షణాలను అలవర్చుకున్నారు. త్యాగశీల స్వభావం, చక్కని శరీరదారుఢ్యంతో కలుపుగోలుతనం కలిగిన వ్యక్తి.

### ● 27 ఏళ్లకే కన్నుమూత

బలరాముడికి బాల్యం నుంచే వైమానిక దళం లేదా సైన్యంలో ఉన్నత స్థాయి అధికారి కావాలనే గొప్ప ఆశయం ఉండేది. ఆర్మీలో కమిషన్డ్ అధికారిగా చేరిన అనతికాలంలోనే అతని ధైర్యసాహసాలను ఉన్నతాధికారులు పసిగట్టారు. డియోలాలి కంటోన్మెంట్ లెఫ్టినెంట్‌గా 1964 జనవరిలో బాధ్యతలు స్వీకరించారు. ఆర్మీలోని సురక్షితమైన సరఫరా విభాగంలో చేరితే భద్రత ఉంటుందని కుటుంబ సభ్యులు, మిత్రులు చెప్పినా వినిపించుకోలేదు. యుద్ధ రంగంలో ఉండాలనే ఉద్దేశంతోనే సాహసోపేతమైన నిర్ణయాన్ని ఎంచుకున్నారు. మాతృదేశానికి సేవ చేయడానికి అవసరమైతే ప్రాణాలను త్యాగం చేయడానికి కూడా వెనకాడనని చెప్పేవారు. 1965 సెప్టెంబరు 22న ఇన్‌ఫాంట్రీ బెటాలియన్‌తో ఫార్వర్డ్ అబ్జర్వేషన్ ఆఫీసర్‌గా వెళ్లారు. అప్పుడు జరిగిన భారత్-పాక్ యుద్ధంలో షెల్ స్ప్లింటర్ తగిలి అక్కడే వీరమరణం పొందారు. కేబీ రెడ్డి అతిచిన్నవయస్సులో చనిపోవడం బాధాకరమని, అయితే దేశంకోసం త్యాగం చేయడం గొప్ప విషయమని అప్పటి ప్రముఖులు వారి సంతాప సందేశాల ద్వారా నివాళులు అర్పించారు.



ముక్కంటి ఆలయ సమీపంలో స్వర్ణముఖి నదిలో ఇసుక తవ్వకాలు

# శివయ్యా.. స్వర్ణమ్మను చెరబడుతున్నారు

ముక్కంటి ఆలయానికి కూత వేటు దూరంలోనే విచ్చలవిడిగా ఇసుక తవ్వకాలు

శ్రీకాళహస్తి - ఆంధ్రజ్యోతి

**ఒకప్పుడు.. :** ఆగస్త్య మహాముని తపోశక్తితో శివయ్య సన్నిధిని తాకుతూ ఉత్తర వాహినిగా స్వర్ణముఖి నది ఉద్భవించిందని పురాణాలు చెబుతున్నాయి. ఆలయ నిర్మాణ సమయంలో పనిచేసిన కార్మికులు స్వర్ణముఖి నదిలో స్నానమాచరించి ఇసుకలో వెతికితే శ్రమకు తగిన బంగారం శివానుగ్రహంగా లభించేందని పెద్దలు కథలుగా చెబుతారు.

**ఇప్పుడు.. :** స్వర్ణమ్మను చెరబట్టి ఇష్టానుసారం తవ్వి, ఇసుకను పిండి కాసులుగా మలచుకుంటున్నారు ఇసుకాసురులు. శివయ్య గుడిని ఒరుసుకుని పారే ఏటిని గుల్ల చేస్తున్నారు.

**బొజ్జల దూరదృష్టి :** శ్రీకాళహస్తి ప్రజలు, భక్తులు స్వర్ణముఖి నదిని పవిత్రంగా భావిస్తారు. ఆ పవిత్రతను కాపాడుకోవడం బాధ్యతగా భావించిన అప్పటి మంత్రి బొజ్జల గోపాలకృష్ణారెడ్డి దూరదృష్టితో ఆలోచించారు. పట్టణ పరిధిలోని స్వర్ణముఖి నదిలో ఇసుక తవ్వకాలు జరపడం వల్ల భూగర్భ జలాలు అడుగంటిపోతాయని ప్రకటించి, 25ఏళ్ల క్రితం కఠినంగా ఆంక్షలు అమలుచేశారు. నదిలోకి ట్రాక్టర్లు దిగకుండా కట్టుదిట్టం చేశారు. అయితే మధ్యలో ఎద్దుల బండి ద్వారా కొందరు ప్రవేశించి ఇసుకను సేకరించేవారు. 2015లో మంత్రిగా ఉన్న బొజ్జల గోపాలకృష్ణారెడ్డి రామసేతు వంతెన పక్కన, మరి కొన్ని చోట్ల నదిలోకి ఎడ్ల బండి సైతం వెళ్లే వీలు కుండా ట్రెంచ్‌లు తీయించారు. దీంతో పట్టణ శివారులో ఎడ్లబండ్ల వారు ఇసుక సేకరించుకునేవారు.

**వైసీపీ వారి ఆగడాలు**

2019లో వైసీపీ ప్రభుత్వం ఏర్పడ్డాక పరిస్థితి తారుమారైంది. స్వర్ణముఖి కరకట్ట మరమ్మతుల పేరుతో రామసేతు వంతెన వద్ద నదిలోకి బాటలు వేశారు. దాంతో ఎడ్లబండ్లతో ఇష్టానుసారంగా పట్టణ పరిధిలోనే ఇసుకను తవ్వేయడం మొదలుపెట్టారు. ప్రజల నుంచి వ్యతిరేకత పెరగడంతో రెండేళ్ల క్రితం ఎడ్లబండ్లను సైతం కట్టడి చేశారు.

**మళ్లీ మొదలైంది..**

తాజాగా ఇసుకాసురులు శ్రీకాళహస్తిలో డంపులు ఏర్పాటు చేసుకోవడం.. చెన్నై రెడ్‌హిల్స్‌కు తరలించడం మొదలుపెట్టారు. తమ తవ్వకాల దుకాణాన్ని ఏకంగా పట్టణ నడిబొడ్డులోని ముక్కంటి ఆలయం వద్దనే తెరిచారు. ఇదేం బరితెగింపు అని ప్రశ్నించిన స్థానికులపై బెదిరింపులకు పాల్పడుతున్నారు. సుమారు 25 ఏళ్లనుంచి పట్టణ పరిధిలోని స్వర్ణముఖి నదిలోకి ఇసుక ట్రాక్టర్లు దిగలేదు. ప్రస్తుతం ఏకంగా ముక్కంటి ఆలయ సమీపంలోనే ఈ దురాగతం జరగడం చూస్తున్న ప్రజలంతా నివ్వెరపోతున్నారు. కొందరు అధికారులు అక్రమార్కులతో కలిసి సాగిస్తున్న పాపాలు కూటమి ప్రభుత్వానికి చెడ్డపేరు తెస్తున్నాయి.



### ఇది మరీ దారుణం

ఇటీవల తొట్టంబేడు మండలం ఎల్‌ఐసీ కాలనీలో ఓ వ్యక్తి పాత ఇంటిని తొలగించి స్థలాన్ని చదును చేసుకున్నాడు. అక్కడ కొత్తగా నిర్మాణం చేసుకునేందుకు ఇసుకను తోలిపెట్టుకున్నాడు. యజమాని నెల్లూరు ఆస్పత్రికి వెళ్లిన సమయంలో దానిని అక్రమ ఇసుక డంపుగా అధికారులు సీజ్ చేశారు. రెండు రోజుల తర్వాత ఈ ఇసుకను వేలం ద్వారా వేరొకరికి కట్టబెట్టారు. ఇక అడిగేవారే లేరన్నట్లుగా పట్టపగలు ప్రైవేటు ఇంటి యజమాని తోలుకున్న ఇసుకను ట్రాక్టర్లతో తొలగించే ప్రయత్నం చేశారు. ఇరుగు పొరుగు వారి నుంచి సమాచారం తెలుసుకున్న బాధితుడు పరుగుపరుగున ఇంటి వద్దకు చేరుకున్నాడు. తన ఇసుకను ఎందుకు తీసుకెళుతున్నారని ప్రశ్నించడంతో అధికారులు తమకు వేలం ద్వారా అమ్మేశారని ఎదురుదాడికి దిగారు. బాధితుడు రెవెన్యూ అధికారులను గట్టిగా నిలదీసి తన ఇసుకను కనీస సమాచారం లేకుండా ఎలా అమ్మేస్తారని, దీనిపై కలెక్టర్‌కు ఫిర్యాదు చేస్తానని చెప్పడంతో రెవెన్యూ అధికారులు ఈ విషయాన్ని బయటకు పొక్కకుండా బాధితుడితో రాజీ కుదుర్చుకున్నారు.

### అంతా అధికార మాయ

పట్టణంలో జరుగుతున్న కొన్ని సంఘటనలు అధికారుల చిత్తశుద్ధిని శంకిస్తున్నాయి. శ్రీకాళహస్తి 2వ పట్టణ పోలీస్‌స్టేషన్‌కు ఎదురుగా 200 మీటర్ల దూరంలో ఒకసారి, ఇదే పోలీస్‌స్టేషన్‌కు తూర్పు వైపున 500మీటర్ల దూరంలో మరోసారి భారీ ఇసుక డంపులు వెలుగు చూశాయి. పోలీస్‌స్టేషన్‌కు ఎదురుగా ఉన్న ఇసుక డంప్‌లను విజిలెన్సు అధికారులు సీజ్ చేశారు. ఇక రెండు నెలల క్రితం తొట్టంబేడు గ్రామం చెన్నై రోడ్డు పక్కన ఉన్న ఓ ప్రైవేటు పెట్రోల్ బంకు వెనుక ఒక డంప్, ఇక్కడికి సమీపంలో సమ్మర్‌స్టోరేజీ వద్ద ఒక డంపు, పట్టణ శివారులోని గ్యాస్ గోదాము సమీపంలో మరో డంపు ఒకే రోజున సామాజిక మాధ్యమాల్లో చక్కర్లు కొట్టాయి. తొట్టంబేడు రెవెన్యూ అధికారులు పెట్రోల్ బంకు వెనుక వైపు ఉన్న డంప్‌ను మాత్రమే సీజ్ చేసి, మిగతా రెండింటి జోలికి వెళ్లలేదు. ఈలోగా అక్రమార్కులు రాత్రికి రాత్రి తరలించేశారు. పెట్రోల్ బంకు వెనుకనే సీజ్ చేసిన డంప్ యజమాని ఎవరు.. అసలు ఆ భూమి ఎవరిది అన్న వివరాలను బహిర్గతం చేయకుండా తూతూమంత్రంగా సీజ్ చేసి చేతులు దులుపుకున్నారు.



ముస్తాబైన తిరుపతి విమానాశ్రయం

# గణతంత్ర వేడుకలకు సర్వం సిద్ధం




- పోలీసు పెరేడ్ మైదానంలో ఏర్పాట్లు పూర్తి

తిరుపతి(కలెక్టరేట్), జనవరి 25: 76 గణతంత్ర వేడుకలకు తిరుపతిలోని పోలీస్ పెరేడ్ మైదానం ముస్తాబైంది. జిల్లా యంత్రాంగం అన్ని ఏర్పాట్లు పూర్తి చేసింది. ఆదివారం ఉదయం 9 గంటలకు కలెక్టర్ వెంకటేశ్వర్ జాతీయ జెండాను ఆవిష్కరిస్తారు. జిల్లా ప్రగతిపై సందేశమిస్తారు. ఉత్తమ సేవలందించిన జిల్లాలోని 479మంది ప్రభుత్వ ఉద్యోగులు, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులకు ప్రశంసాపత్రాలు అందజేస్తారు. 9.50 గంటలకు ప్రభుత్వ శాఖల శకటాల ప్రదర్శన, బాలబాలికల సాంస్కృతిక కార్యక్రమాలు ఉంటాయి.

### మైదానం ముస్తాబు

గణతంత్ర వేడుకలను పరేడ్ మైదానాన్ని ప్రత్యేకంగా ముస్తాబు చేశారు. ప్రభుత్వ శాఖలకు సంబంధించి పది స్టాల్స్ ఏర్పాటు చేశారు. పరిశ్రమలు, వ్యవసాయం, హార్టికల్చర్, పశుసంవర్థక, వైద్య ఆరోగ్య, డీఆర్‌డీఏ, పర్యాటకం, విద్యాశాఖ, మున్సిపల్ కార్పొరేషన్, నెడ్‌క్యాప్, పోలీసు, చేనేత శాఖలకు సంబంధించిన శకటాలు సిద్ధం చేశారు. మువ్వన్నెల రంగుల విద్యుత్ కాంతులతో కలెక్టరేట్ భవనం ముస్తాబైంది. జాయింట్ కలెక్టర్ శుభం బన్సల్, ఎస్పీ హర్షవర్ధన్‌రాజు, డీఆర్వో నరసింహులు, ఆర్డీవో రామ్మోహన్, డ్వామా,డీఆర్‌డీఏ పీడీలు శ్రీనివాసప్రసాద్, శోభన్‌బాబు శనివారం ఏర్పాట్లను పరిశీలించారు.



ఏర్పాట్లను పరిశీలిస్తున్న అధికారులు



రంగులు అద్దుతున్న కార్మికులు

## ఉత్తమ ఎన్నికల అధికారిగా అవార్డు అందుకున్న కలెక్టర్





అవార్డు అందుకుంటున్న కలెక్టర్ వెంకటేశ్వర్ - అర్బన్ తహసీల్దారు భాగ్యలక్ష్మి

జాతీయ ఓటర్ల దినోత్సవాన్ని పురస్కరించుకుని విజయవాడలోని తుమ్మలపల్లి కళాక్షేత్రంలో శనివారం ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి విజయానంద్ చేతుల మీదుగా ఉత్తమ జిల్లా ఎన్నికల అధికారిగా కలెక్టర్ వెంకటేశ్వర్ పురస్కారం అందుకున్నారు. వెంకటగిరి అసెంబ్లీ ఈఆర్వో సుధారాణి, తిరుపతి అర్బన్ తహసీల్దారు భాగ్యలక్ష్మి, బీఎల్వోలు జ్యోతి, పార్వతి, డేటా ఎంట్రీ ఆపరేటర్ పవన్‌కుమార్ కూడా పురస్కారాలు అందుకున్నారు.





శ్రీహరి సేవలో నితిన్.. తిరుమలలో శ్రీముఖి

సినీ హీరో నితిన్ శనివారం ఉదయం తిరుమల శ్రీవారిని దర్శించుకున్నారు. నటి శ్రీముఖి రాత్రి తిరుమలకు చేరుకున్నారు. ఆదివారం స్వామి వారిని దర్శించుకోనున్నారు.

- తిరుమల, ఆంధ్రజ్యోతి

# ప్రకృతి వ్యవసాయంతోనే ఆరోగ్యం



సదస్సును ప్రారంభిస్తున్న సుభాష్ పాలేకర్, చిత్రంలో ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి

- పద్మశ్రీ సుభాష్ పాలేకర్

తిరుపతి (విశ్వవిద్యాలయాలు), జనవరి 25 (ఆంధ్రజ్యోతి): ప్రకృతి వ్యవసాయ ఉత్పత్తులను ఆహారంగా తీసుకోవడం ద్వారా మనిషి ఆరోగ్యం మెరుగవుతుందని ప్రకృతి వ్యవసాయ శాస్త్రవేత్త డాక్టర్ సుభాష్ పాలేకర్ అన్నారు. ఎస్వీయూ శ్రీనివాస ఆడిటోరియంలో శనివారం నిర్వహించిన ప్రకృతి వ్యవసాయంపై అవగాహనా కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. సహజ పద్ధతిలో వ్యవసాయం చేయడం ద్వారా మనిషి ఆరోగ్యానికే కాకుండా, పర్యావరణానికీ మేలు కలుగుతుందని అభిప్రాయపడ్డారు. అధిక దిగుబడి ఆశతో రసాయనిక ఎరువులు, పురుగు మందుల వాడకం పెరిగిందని, దీనివల్ల మనిషికి షుగర్, గుండెపోటు, క్యాన్సర్ వంటి ప్రమాదకర జబ్బులు వస్తున్నాయని తెలిపారు. భూమాతను కలుషితం చేసే హక్కు ఎవ్వరికీ లేదన్నారు. ప్రస్తుత పరిస్థితులు ప్రకృతి వ్యవసాయాన్ని అనివార్యం చేస్తాయని స్పష్టం చేశారు. మన దేశ వ్యవసాయ విధానాన్ని సహజత్వం వైపు నడిపించడమే తన లక్ష్యమన్నారు. యువత సాంకేతిక విజ్ఞానంతో పాటు వ్యవసాయ రంగంపై శ్రద్ధ వహించాలన్నారు. శ్రీకాళహస్తి ఎమ్మెల్యే బొజ్జల సుధీర్‌రెడ్డి మాట్లాడుతూ తల్లిదండ్రులు పిల్లలకు చదువుతో పాటు వ్యవసాయం గురించి తెలియజేయాలని కోరారు. ఏ రంగమైనా చివరకు భూమి చుట్టూనే తిరగాల్సి ఉంటుందని, అందుకే దాన్ని కలుషితం చేయకుండా ప్రకృతి సహజంగా వ్యవసాయ విధానాన్ని అనుసరించాలని కోరారు. ఎస్వీయూ ఇన్‌చార్జి వీసీ అప్పారావు మాట్లాడుతూ యువత, విద్యార్థులు వ్యవసాయం పట్ల మక్కువ పెంచుకోవాలన్నారు. ఇందులో ఉపాధి అవకాశాలను పెంపొందించుకోవాలని కోరారు. రిజిస్ట్రార్ ప్రొఫెసర్ మాదాల భూపతినాయుడు, డీఎఫ్‌వో వివేక్, ఎన్ఎస్ఎస్ కో-ఆర్డినేటర్ డాక్టర్ పాకనాటి హరికృష్ణ మాట్లాడారు. కార్యక్రమంలో వర్సిటీ కల్చరల్ కో-ఆర్డినేటర్ డాక్టర్ పత్తిపాటి వివేక్ చౌదరి, అధికారులు, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## నేడు మద్యం, మాంసం దుకాణాల బంద్

తిరుపతి(నేరవిభాగం), జనవరి 25 (ఆంధ్రజ్యోతి): గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకుని ఆదివారం జిల్లాలోని మద్యం, మాంసం దుకాణాలు మూసివేయనున్నారు. శనివారం సాయంత్రం ఐదు గంటలకు ఎక్సైజ్ అధికారులు జిల్లాలోని 227 మద్యం దుకాణాలు, బార్లకు సీల్ వేశారు. సోమవారం ఉదయం వరకు ఈ ఆదేశాలు అమల్లో ఉంటాయని, ఎక్కడైనా నిబంధనలు ఉల్లంఘిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని జిల్లా ఈఎస్ నాగమల్లేశ్వరరెడ్డి హెచ్చరించారు.

# పల్లెకు వెళ్లని బస్సులు

## గ్రామీణ ప్రజల అవస్థలు



ఆటోలో నిండిపోయి పైన కూర్చున వెలుతున్న ప్రయాణికులు

బాలాయపలి, జనవరి 25 (ఆంధ్రజ్యోతి): మండలంలోని పలు గ్రామాలకు ఆర్టీసీ బస్సులు నడపకపోవడంతో గ్రామీణ ప్రాంతాల ప్రజల అవస్థలు పడుతున్నారు. గ్రామాల నుంచి మండల కేంద్రానికి రాకపోకలు సాగించేందుకు ప్రజలు ఆటోలను ఆశ్రయించాల్సి వస్తోంది. ఇదే అదునుగా ఆటోవాలాలు ప్రయాణికుల నుంచి అధిక చార్జీలు వసూలు చేయడంతో పాటూ కిక్కిరిసేలా జనాలను ఎక్కించుకొని తరలిస్తున్నారు. మండలంలోని కడగుంట గ్రామానికి గత ఇరవై ఏళ్లుగా బస్సు సౌకర్యం ఉండేది. కలెక్షన్ లేదన్న కారణంగా ఆ సర్వీసును నిలిపివేశారు. దీంతో ఆ గ్రామ ప్రజలకు ఆటోలే దిక్కయ్యాయి. అదేవిధంగా కోటంబేడు, మల్లెమాల, పెరిమిడి గ్రామాలకు వెళ్లే బస్సులను నిలిపివేశారు. దీంతో పాఠశాలలు, కళాశాలలకు వెళ్లే విద్యార్థులు, ఉద్యోగులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. బస్సు సర్వీసులను పునరుద్ధరించాలని పలుమార్లు ఆర్టీసీ అధికారులను కోరినా ప్రయోజనం లేకుండా పోయిందని ప్రజలు వాపోతున్నారు. ఇప్పటికైనా ప్రజాప్రతినిధులు, అధికారులు స్పందించి గ్రామాలకు బస్సులు నడిపేలా చర్యలు తీసుకోవాలని ప్రజలు విజ్ఞప్తి చేస్తున్నారు.

## తాగునీటి సమస్య లేకుండా చర్యలు తీసుకోండి




సమావేశంలో మాట్లాడుతున్న ఎంపీపీ గురవయ్య

గూడూరు అర్బన్, జనవరి 25 (ఆంధ్రజ్యోతి): స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో శనివారం మండల సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఎంపీపీ గురవయ్య మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో తాగునీటి సమస్య తలెత్తకుండా అధికారులు ముందస్తు చర్యలు చేపట్టాలన్నారు. గ్రామాల్లో పారిశుధ్యాన్ని మెరుగుపరిచి విషజ్వరాలు సోకకుండా చర్యలు తీసుకోవాలన్నారు. అర్హులైన పేదలందరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందించేలా చూడాలన్నారు. కార్యక్రమంలో జడ్పీటీసీ సభ్యురాలు యామిని, తహసీల్దారు చంద్రశేఖర్, ఎంపీడీవో మధుసూదనరావు, ప్రజాప్రతినిధులు, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.



### రాజ్యాంగ గౌరవ ర్యాలీ

గూడూరు అర్బన్, జనవరి 25(ఆంధ్రజ్యోతి): భారతీయ జనతా యువ మోర్చా ఆధ్వర్యంలో శనివారం రాజ్యాంగ గౌరవ ర్యాలీ నిర్వహించారు. బీజేవైఎం రాష్ట్ర అధికార ప్రతినిధి మనోజ్ కుమార్, గాలి ప్రకాష్ నాయుడు, కిరణ్ కుమార్, శివశంకర్, ప్రణయ్ సుమార్, కార్తీక్ పాల్గొన్నారు.

### విద్యార్థులకు ఆటల పోటీలు

డక్కిలి, జనవరి 25(ఆంధ్రజ్యోతి): డక్కిలి మండలం దేవునివెల్లంపల్లి గిరిజన కాలనీ ప్రాథమిక పాఠశాలలో గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని విద్యార్థులకు శనివారం ఆటలు పోటీలు నిర్వహించారు. విజేతలకు ఆదివారం బహుమతులు ప్రదానం చేయడం జరుగుతుందని ప్రధానోపాధ్యాయుడు పెంచలయ్య తెలిపారు.

### గణతంత్ర వేడుకలకు ఏర్పాట్లు

గూడూరు అర్బన్, జనవరి 25 (ఆంధ్రజ్యోతి): స్థానిక సబ్ కలెక్టర్ కార్యాలయ ఆవరణలో ఆదివారం నిర్వహించనున్న గణతంత్ర వేడుకలకు అధికారులు ఏర్పాట్లు చేశారు.



## నేత్రదానం



సుబ్బరాయులు (ఫైల్‌ఫొటో)

సూళ్లూరుపేట, జనవరి 25 (ఆంధ్రజ్యోతి): సూళ్లూరుపేటలో ఆచార్య భరద్వాజ సేవా సంస్థ నిర్వహిస్తున్న నేత్రదాన కార్యక్రమానికి ప్రజల నుంచి విశేష స్పందన లభిస్తోంది. శనివారం సూళ్లూరుపేట పట్టణం వట్రపాలెం గ్రామానికి చెందిన ఎగుముదురు సుబ్బరాయులు(82) మృతి చెందారు. కుటుంబ సభ్యుల అంగీకారంతో ఆయన నేత్రాలను సేకరించి చెన్నై శంకర నేత్రాలయకు అందజేశారు. కార్యక్రమంలో సంస్థ నిర్వాహకులు ఎంఎం చంద్రబాబు, ఆలపాటి అశోక్ కుమార్, సాయిరామ్ తదితరులు పాల్గొన్నారు.

### ఆస్పత్రి అభివృద్ధి సలహా మండలి ఎన్నిక

కోట, జనవరి 25 (ఆంధ్రజ్యోతి): కోటలోని ప్రభుత్వాస్పత్రి అభివృద్ధి సలహా మండలి శనివారం ఏకగ్రీవంగా ఎన్నికైంది. ఎమ్మెల్యే చైర్మన్‌గా ఉండే కమిటీలో షేక్ బాబు, దారా ప్రమీల, దామవరపు బాలసుబ్రహ్మణ్యం సభ్యులుగా ఎన్నికయ్యారు. ఎంపీడీవో వేణు, డ్రాయింగ్ ఆఫీసర్ డాక్టర్ రూప ఈ కమిటీని ప్రకటించారు.

### తడ తహసీల్దారుకు అవార్డు

తడ, జనవరి 25(ఆంధ్రజ్యోతి) జాతీయ ఓటర్ల దినోత్సవం సందర్భంగా తడ తహసీల్దారు శరత్‌బాబుకు ఉత్తమ అవార్డు దక్కింది. ఓటర్ల నమోదు, క్లైమ్‌లను సత్వరమే పరిష్కరించినందుకు జాయింట్ కలెక్టర్ శుభం భన్సల్ చేతుల మీదుగా అవార్డు అందుకున్నారు.





రైల్వేగేటు మూసివేయడంతో నిరీక్షిస్తున్న వాహనదారులు - గేటు దక్షిణం వైపున రోడ్డుకు అడ్డంగా ఉన్న సిమెంట్ దిమ్మెలు

# గేటేస్తే అర్ధగంట ఆగాల్సిందే

## రైల్వే అండర్ బ్రిడ్జి లేక ప్రజల అవస్థలు

సూళ్లూరుపేట, జనవరి 25 (ఆంధ్రజ్యోతి): సూళ్లూరుపేట పట్టణ నడిబొడ్డున ఉన్న రైల్వే గేట్ వాహన చోదకులు, పాదచారులకు సహనానికి పరీక్ష పెడుతోంది. పట్టణానికి తూర్పు, పడమర దిక్కులకు నడిబొడ్డున రైల్వేగేట్ ఉండటంతో ప్రజల రాకపోకలకు నిత్యం ఇబ్బందులు ఎదురవుతున్నాయి. రైల్వే గేటు తూర్పు వైపున అన్ని ప్రభుత్వ కార్యాలయాలు, ప్రభుత్వాస్పత్రి, షార్ ఉద్యోగుల కాలనీ, పడమర వైపున వ్యాపార దుకాణాలు, మార్కెట్, ఆర్టీసీ బస్టాండు ఉండటంతో ప్రజలు ఎక్కువగా రాకపోకలు సాగిస్తుంటారు. ముఖ్యంగా ఉదయం, సాయంత్రం వేళల్లో కార్యాలయాలకు వెళ్లే ఉద్యోగులు, పాఠశాలలకు వెళ్లే విద్యార్థులతో పాటు వివిధ పనుల నిమిత్తం బజారుకు రావాలంటే ఈ మార్గంలో రాకపోకలు సాగించాలి. తరచూ రైల్వే గేటు వేస్తుండడంతో వాహనాలు బారులు తీరుతున్నాయి. పాదచారులు వెళ్లాలన్న ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తోంది. చెన్నై నుంచి నెల్లూరు వైపు వెళ్లే రైళ్ల రాకపోకలు పెరగడంతో ప్రతి ఐదు నిమిషాల కొకసారి గేటు వేస్తుండడంతో వాహన చోదకులు అవస్థలు పడుతున్నారు. ఒక్కొక్కసారి గేటు పడితే 20 నిమిషాల నుంచి అర్ధ గంటకు పైగా తెరుచుకోకపోవడంతో వాహనదారులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. మరో మార్గం లేకపోవడంతో అత్యవసరమైనా సరే నిరీక్షించక తప్పని పరిస్థితి నెలకొంది. మూడేళ్ల క్రితం సదరన్ రైల్వే ఆధ్వర్యంలో రైల్వేగేట్ ఉన్న ప్రాంతంలో అండర్ బ్రిడ్జి నిర్మాణానికి శ్రీకారం చుట్టారు. ఆ మేరకు పనులు కూడా ప్రారంభించారు. అయితే అడ్డంకులు ఎదురవడంతో అర్ధాంతంగా పనులు ఆగిపోయాయి. అండర్‌బ్రిడ్జి నిర్మాణం పూర్తయి ఇబ్బందులు తొలగి పోతాయనుకున్న పట్టణవాసులకు రైల్వే గేటు ప్రయాణం నరకప్రాయంగా మారింది. దీనికి తోడు అండర్ బ్రిడ్జి నిర్మాణానికి తెచ్చిన భారీ సిమెంట్ దిమ్మెలు గేటుకు దక్షిణ వైపున వెళ్లే రోడ్డులో అడ్డంగా పెట్టడటంతో అటువైపు ద్విచక్ర వాహనాలు వెళ్లాలంటే సాహసం చేయాల్సి వస్తోంది. రైల్వే అధికారులు స్పందించి రోడ్డుకు అడ్డుగా ఉన్న సిమెంట్ దిమ్మెలను తొలగించడంతో పాటు అండర్‌బ్రిడ్జి నిర్మాణం పూర్తయ్యేలా చూడాలని పట్టణవాసులు కోరుతున్నారు.

# ఓటు హక్కు సద్వినియోగంతో ఉజ్వల భవిత






గూడూరులో సబ్‌కలెక్టర్ రాఘవేంద్రమీనా, తహసీల్దారు చంద్రశేఖర్ ఆధ్వర్యంలో ర్యాలీ - చిల్లకూరులో సీనియర్ ఓటర్లను సన్మానిస్తున్న తహసీల్దారు శ్రీనివాసులు, రెవెన్యూ సిబ్బంది

గూడూరు అర్బన్, జనవరి 25 (ఆంధ్రజ్యోతి): ఓటు హక్కును సద్వినియోగం చేసుకోవడం ద్వారా ఉజ్వల భవిష్యత్తుకు బాటలు వేసుకోవచ్చని గూడూరు సబ్‌కలెక్టర్ రాఘవేంద్రమీనా అన్నారు. స్థానిక తహసీల్దారు కార్యాలయంలో జాతీయ ఓటరు దినోత్సవం నిర్వహించారు. సీనియర్ ఓటర్లను సన్మానించారు. ముగ్గుల పోటీల్లో విజేతలకు బహుమతులు, ఉత్తమ బీఎల్‌వోలకు ప్రశంసా పత్రాలు అందజేశారు. అనంతరం అవగాహన ర్యాలీ నిర్వహించి, టవర్‌క్లాక్ సెంటర్ వద్ద మానవహారంలో ప్రతిజ్ఞ చేశారు. కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ వెంకటేశ్వర్లు, తహసీల్దారు చంద్రశేఖర్, బీఎల్‌వోలు, వీఆర్‌వోలు, విద్యార్థులు పాల్గొన్నారు.

**సూళ్లూరుపేట:** స్థానిక రెవెన్యూ కార్యాలయంలో జాతీయ ఓటర్ల దినోత్సవం నిర్వహించారు. సీనియర్ ఓటర్లను సత్కరించారు. ఆర్టీసీ బస్టాండు నుంచి ర్యాలీ నిర్వహించి మానవహారం చేపట్టారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ నరసింహారావు, డీటీ సంధ్య, ఆర్‌ఐ రాజగోపాల్, రమాదేవి తదితరులు పాల్గొన్నారు. అదేవిధంగా వీఎస్ఎస్‌సీ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ప్రిన్సిపాల్ ఎస్ఎల్‌బీ వెంకటశర్మ ఆధ్వర్యంలో జాతీయ ఓటర్ల దినోత్సవం నిర్వహించారు. కళాశాల నుంచి షార్ వైజంక్షన్ వరకు ర్యాలీ నిర్వహించారు. వైస్ ప్రిన్సిపాల్ విక్టోరియా రాణి, అధ్యాపకులు రాజు, సుబ్రహ్మణ్యం, శంకర్ పాల్గొన్నారు.

**నాయుడుపేట:** పట్టణంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జాతీయ ఓటర్ల దినోత్సవం నిర్వహించారు. పాఠశాల క్రీడా మైదానం నుంచి తహసీల్దారు రాజేంద్ర, కమిషనర్ ఫజులుల్లా, అధికారులు, విద్యార్థులు అంబేద్కర్ విగ్రహం వరకు ర్యాలీ నిర్వహించి ఓటు హక్కుపై అవగాహన కల్పించారు.

**ఓజిలి:** స్థానిక రెవెన్యూ కార్యాలయం వద్ద జాతీయ ఓటర్ల దినోత్సవం నిర్వహించారు. తహసీల్దారు పద్మావతి, డీటీ మధుసూదన రాజు, టీడీపీ జిల్లా మైనారిటీ సెల్ ఉపాధ్యక్షుడు ఖలీల్ ఆధ్వర్యంలో సీనియర్ ఓటర్లను సన్మానించారు. కార్యక్రమంలో వీఆర్వోలు, వీఆర్ఏలు, కార్యాలయం సిబ్బంది పాల్గొన్నారు.

**పెళ్లకూరు:** స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో జాతీయ ఓటర్ల దినోత్సవం నిర్వహించారు. సీనియర్ ఓటర్లను సన్మానించారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ ద్వారకనాథరెడ్డి, డిప్యూటీ తహసీల్దార్ యువరాజు, ఆర్‌ఐ సంతోషీబాయి, ఏఎస్‌వో మోహన్‌రావు, వీఆర్వోలు రమేష్, వంశీకృష్ణ, సుధాకర్, రమణయ్య, తేజ, మోబీనా పాల్గొన్నారు.

**చిట్టమూరు:** తహసీల్దారు విజయలక్ష్మి, రీసర్వే డీటీ నిరంజన్‌కుమార్ ఆధ్వర్యంలో చిట్టమూరులో ర్యాలీ నిర్వహించారు. విద్యార్థులతో మానవహారం ఏర్పాటు చేసి ఓటు హక్కును వినియోగించుకొని ప్రజాస్వామ్యాన్ని కాపాడుతామని ప్రతిజ్ఞ చేయించారు. కార్యక్రమంలో ఎస్‌ఐ చిన్నబలరామయ్య, రెవెన్యూ అధికారులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

**తడ:** మండలంలోని తడ కండ్రిగ ప్రాథమికోన్నత పాఠశాలలో జాతీయ ఓటర్ల దినోత్సవం నిర్వహించారు. సీనియర్ ఓటర్లను తహసీల్దారు శరత్‌బాబు సత్కరించారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయుడు సురేంద్ర, రెవెన్యూ అధికారులు పాల్గొన్నారు.

**కోట:** మండల కేంద్రమైన కోటలో జాతీయ ఓటర్ల దినోత్సవం జరిగింది. తహసీల్దారు జయజయరావు ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించారు. సీనియర్ ఓటర్లను సన్మానించారు. ముగ్గుల పోటీలు నిర్వహించి విజేతలకు బహుమతులు ప్రధానం చేశారు.

**డక్కిలి:** స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో జాతీయ ఓటరు దినోత్సవం నిర్వహించారు. సీనియర్ సిటిజన్లను, ఓటరు జాబితా తయారీలో ప్రతిభ కనబరిచిన రెవెన్యూ ఉద్యోగులను సన్మానించారు. డక్కిలిలో ర్యాలీ నిర్వహించి ఓటు హక్కుపై ప్రజలకు అవగాహన కల్పించారు. తహసీల్దార్ శ్రీనివాసులు, డిప్యూటీ తహసీల్దార్ ప్రసన్న, ఎస్‌ఐ శివశంకర్, సర్వేయర్ రాజగోపాల్, ఆర్‌ఐ ప్రియాంక, వెంకటగిరి అంగన్‌వాడీ అధికారిణి సంషాద్ బేగం తదితరులు పాల్గొన్నారు.

**చిల్లకూరు:** మండలంలోని వరగలి క్రాస్‌రోడ్డు సమీపంలో ఉన్న తహసీల్దారు కార్యాలయంలో జాతీయ ఓటర్ల దినోత్సవం నిర్వహించారు. సీనియర్ ఓటర్లను తహసీల్దారు శ్రీనివాసులు సన్మానించారు. కార్యక్రమంలో గిద్దలూరు రమణయ్య, బాలాజీ, బూడతాటి శ్రీనివాసులు, మల్లికార్జున్‌రావు, లక్ష్మీనారాయణ, తరుణ్, రాజు, కుమార్ యాదవ్, వినోద్ తదితరులు పాల్గొన్నారు.





ఎమ్మెల్యే కురుగొండ్ల సమక్షంలో టీడీపీ శాశ్వత సభ్యత్వాన్ని స్వీకరిస్తున్న సీసీ నాయుడు, పప్పు చంద్రమౌళి రెడ్డి - నెలవల సుబ్రహ్మణ్యం ఆధ్వర్యంలో టీడీపీ శాశ్వత సభ్యత్వాన్ని తీసుకుంటున్న జయరాజ్ గోపాల్

### టీడీపీ శాశ్వత సభ్యత్వం స్వీకరణ

నాయుడుపేట టౌన్, వెంకటగిరి, జనవరి 25 (ఆంధ్రజ్యోతి): ప్రముఖ పారిశ్రామికవేత్త పెనల జయరాజ్‌గోపాల్ టీడీపీ శాశ్వత సభ్యత్వం పొందారు. నాయుడుపేట పట్టణంలోని పార్టీ కార్యాలయంలో శనివారం సూళ్లూరుపేట నియోజకవర్గంలో ఇన్‌చార్జి నెలవల సుబ్రహ్మణ్యం సమక్షంలో రూ.లక్ష చెల్లించి శాశ్వత సభ్యతం స్వీకరించారు. వారివెంట టీడీపీ నాయకులు పెసల కిషోర్‌బాబు, రమేష్‌బాబు, పేరం రమేష్ నాయుడు తదితరులు ఉన్నారు. అలాగే వెంకటగిరి ఏఎంసీ మాజీ చైర్మన్ సీసీ నాయుడు, మండల టీడీపీ అధ్యక్షుడు పప్పు చంద్రమౌళి రెడ్డి రూ.లక్ష చొప్పున చెల్లించి టీడీపీ శాశ్వత సభ్యత్వం స్వీకరించారు. వారిని కురుగొండ్ల రామకృష్ణ అభినందించారు.

### పర్యావరణానికి హానికలిగించే కాంక్రీట్ మిక్సర్ ప్లాంట్ వద్దు



ప్లాంట్ వద్ద ఒడ్డిగుంటకండ్రిగ గ్రామస్తుల నిరసన

నాయుడుపేట టౌన్, జనవరి 25(ఆంధ్రజ్యోతి): పర్యావరణానికి హాని కలిగించే కాంక్రీట్ ప్లాంట్ తమ గ్రామంలో వద్దంటూ ఒడ్డిగుంటకండ్రిగ గ్రామస్తులు నిరసన తెలిపారు. మండలంలోని ఒడ్డిగుంటకండ్రిగ ఎస్టీకాలనీ సమీపంలో నిర్మిస్తున్న కాంక్రీట్ మిక్సర్ ప్లాంట్ వద్ద శనివారం గ్రామస్తులు నిరసన వ్యక్తం చేశారు. కాలనీ సమీపంలో కాంక్రీట్ మిక్సర్ ప్లాంట్ నిర్మిస్తే ఇబ్బందులు ఉంటాయని, అధికారులు స్పందించి నిర్మాణ పనులను నిలుపుదల చేయాలని నినాదాలు చేశారు.

### ఎస్ఎఫ్ఐ కమిటీ ఎంపిక

నాయుడుపేట, జనవరి 25 (ఆంధ్రజ్యోతి): నాయుడుపేట మండల ఎస్ఎఫ్ఐ నూతన కమిటీని ఆ సంఘం జిల్లా కార్యదర్శి భగత్ రవి ఆధ్వర్యంలో శనివారం ఎంపిక చేశారు. అధ్యక్షుడిగా వరప్రసాద్, కార్యదర్శి మనోజ్, ఉపాధ్యక్షులుగా పార్థసారథి, రిషీ జగదీష్, సహ కార్యదర్శులుగా సుమన్, సంజాయ్, పృథ్వీ అశోక్‌కుమార్, గణేష్‌ను ఎంపిక చేశారు.

### వ్యాసరచన పోటీల్లో విద్యార్థి ప్రతిభ

గూడూరు, జనవరి 25 (ఆంధ్రజ్యోతి): ఓటర్ల దినోత్సవం సందర్భంగా తిరుపతిలో నిర్వహించిన వ్యాసరచన పోటీల్లో గూడూరులోని ఎస్‌కేఆర్ జూనియర్ కళాశాలకు చెందిన విద్యార్థి శివగంగ ప్రతిభచాటి జిల్లాస్థాయిలో ప్రథమ బహుమతి సాధించాడు. ఎన్నికల ప్రాధాన్యతను తెలియజేసేందుకు 'నథింగ్ లైక్ ఓటింగ్ ఐ ఓట్ ఫర్ ష్యూర్' అనే అంశంపై జిల్లా స్థాయిలో వ్యాసరచన పోటీలను నిర్వహించారు. ఇందులో శివగంగ ప్రథమ బహుమతిని పొందాడు. కలెక్టర్ వెంకటేశ్వర్, జేసీ సుభం బన్సల్, తిరుపతి మున్సిపల్ కమిషనర్ మౌర్య చేతుల మీదుగా బహుమతిని అందుకున్నాడు.

### సామంచికి సన్మానం

నాయుడుపేట, జనవరి 25 (ఆంధ్రజ్యోతి): బీజేపీ జిల్లా అధ్యక్షుడు సామంచి శ్రీనివాసులును నాయుడుపేట బీజేపీ నాయకులు సత్కరించారు. శనివారం తిరుపతిలోని పార్టీ కార్యాలయంలో సామంచిని మర్యాద పూర్వకంగా కలిసి అభినందించారు. కార్యక్రమంలో బీజేపీ ఎస్సీ మోర్చా రాష్ట్ర మాజీ కార్యదర్శి ఒల్లకాయల విజయభాస్కర్, న్యాయవాది చెంచుకృష్ణయ్య, దువ్వూరు మధురెడ్డి, పుట్టు సూరిబాబు పాల్గొన్నారు.



సామంచి శ్రీనివాసులును సన్మానిస్తున్న బీజేపీ నాయకులు విజయభాస్కర్, చెంచుకృష్ణయ్య, మధురెడ్డి, సూరిబాబు

## కోట ప్రభుత్వాస్పత్రికి రుక్మిణమ్మ పేరు: పాశం



సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే సునీల్‌కుమార్

కోట, జనవరి 25 (ఆంధ్రజ్యోతి): కోటలోని 30 పడకల ప్రభుత్వాస్పత్రికి స్థలదాత అల్లారెడ్డి రుక్మిణమ్మ పేరు పేడుతామని ఎమ్మెల్యే డాక్టర్ పాశం సునీల్‌కుమార్ తెలిపారు. ఆస్పత్రిలో రూ.13 లక్షల వ్యయంతో ఏర్పాటు చేసిన స్కానింగ్ మెషిన్‌ను, ఇతర పరికరాలను శనివారం ఆయన లాంచనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కోట, వాకాడు, చిట్టమూరు, చిల్లకూరు మండలాల ప్రజలకు వైద్యసేవలు అందించే కోట ప్రభుత్వాస్పత్రిలో కార్పొరేట్ స్థాయి వైద్యం అందించాలన్నదే తన లక్ష్యమని. అందకు తగిన చర్యలు తీసుకుంటామన్నారు. ఆసుపత్రిలో మార్చురీకి ప్రత్యేక గది, ఫ్రీజర్ బాక్సు లేనికారణంగా ఇబ్బందులు పడుతున్నామని వైద్యాధికారులు రూప, డోమ్ ప్రియారావు ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లారు. స్పందించిన ఎమ్మెల్యే ఫ్రీజర్ బాక్సును తన తండ్రి స్వర్గీయ పాశం పెంచలయ్య పేరుతో విరాళంగా ఇస్తామని, అలాగే పోస్టుమార్టం చేసేందుకు ప్రత్యేక గది నిర్మించేందుకు కృషి చేస్తామన్నారు. కార్యక్రమంలో టీడీపీ మైనార్టీ సెల్ జిల్లా అధ్యక్షుడు షేక్ జలీల్ అహ్మద్, నాయకులు నల్లపరెడ్డి జగన్‌మోహన్‌రెడ్డి, చిల్లకూరు దశరధరామిరెడ్డి, తీగల సురేష్‌బాబు, చంద్రశేఖర్, మోహన్‌రెడ్డి, భాస్కర్‌రెడ్డి, మస్తాన్‌బాషా, షంషుద్దీన్, దారా సురేష్, మధు యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

### మహిళలు ఆర్థికాభివృద్ధి సాధించాలి: డీఎస్పీ



కార్యక్రమంలో మాట్లాడుతున్న డీఎస్పీ గీతాకుమారి

గూడూరు, జనవరి 25 (ఆంధ్రజ్యోతి): మహిళలు ఆర్థికాభివృద్ధి సాధించి సమాజాభివృద్ధిలో కీలకపాత్ర పోషించాలని డీఎస్పీ గీతాకుమారి అన్నారు. శనివారం స్థానిక సునీత సేవాసంస్థ కార్యాలయంలో మహిళలకు ఉచిత బ్యూటీషియన్ శిక్షణ తరగతులను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మహిళలు వృత్తి విద్యా కోర్సుల్లో ప్రావీణ్యం పొంది ఆర్థిక స్వావలంబన సాధించాలన్నారు. 24 ఏళ్లుగా సునీత సేవాసంస్థ మహిళలకు వివిధ రంగాల్లో ఉచిత శిక్షణ తరగతులను నిర్వహిస్తూ తోడ్పాటునందించడం అభినందనీయమన్నారు. కార్యక్రమంలో సంస్థ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు సారంగం శ్రీనివాసులు, సారంగం సులక్ష్మి, శిక్షకురాలు జ్యోతి, రూపా, విశ్రాంత ఇంజనీర్ భాస్కర్‌రావు తదితరులు పాల్గొన్నారు.

### రక్తదానంతో ప్రాణదానం




యువతకు ప్రశంసాపత్రాలు అందజేస్తున్న మనోహర్‌రెడ్డి

నాయుడుపేట టౌన్, జనవరి 25: రక్తదానం... ప్రాణదానంతో సమానమని టీఎంఆర్ సంస్థల అధినేత మనోహర్‌రెడ్డి అన్నారు. గణతంత్ర వేడుకలను పురస్కరించుకొని శనివారం శ్రీవేమ డిగ్రీ కళాశాలలో ఎన్ఎస్ఎస్ విభాగం ఆధ్వర్యంలో ఇండియన్ రెడ్‌క్రాస్ సొసైటీ సౌజన్యంతో రక్తదాన శిబిరం నిర్వహించారు. 73మంది రక్తదానం చేశారు. కార్యక్రమంలో రెడ్‌క్రాస్ సొసైటీ సిబ్బంది మధుసూదనరావు, నిర్మల, కృష్ణవేణి, కళాశాల సిబ్బంది రంజిత్‌రెడ్డి, జితేంద్రరెడ్డి, సురేంద్ర, సన్ని తదితరులు పాల్గొన్నారు.

### విద్యార్థులకు తల్లిదండ్రులే తొలి గురువులు

సూళ్లూరుపేట, జనవరి 25 (ఆంధ్రజ్యోతి): విద్యార్థులకు తొలి గురువులు తల్లిదండ్రులేనని టైనీటాట్స్ పాఠశాల కరస్పాండెంట్ వేనాటి ధనుంజయరెడ్డి అన్నారు. శనివారం పాఠశాల వార్షికోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులకు విద్యతో పాటు క్రమశిక్షణ చాలా అవరసరమన్నారు. క్రీడల్లో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు టీడీపీ జిల్లా కార్యదర్శి వేనాటి సతీష్‌రెడ్డి చేతుల మీదుగా బహుమతులు ప్రదానం చేశారు. ఈ కార్యక్రమంలో విశ్వనాథరెడ్డి, మనోహర్‌రెడ్డి, విజయబాబురెడ్డి, భాస్కర్‌రాజు, హరి, వేనాటి వినయ్‌రెడ్డి, ఆరణి విజయభాస్కర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

### విపత్తుల సమయంలో ధైర్యంగా ముందుకెళ్లాలి

వెంకటగిరి టౌన్, జనవరి 25(ఆంధ్రజ్యోతి): విపత్తుల సమయంలో ధైర్యంగా ముందుకు సాగాలని 9వ బెటాలియన్ కమాండెంట్ అరుణ్‌బోస్ అన్నారు. శనివారం స్థానిక జడ్పీ ఉన్నత పాఠశాలల్లో విద్యార్థులకు విపత్తుల నివారణపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయురాలు వాణి, సిబ్బంది పాల్గొన్నారు.

### 'తల్లికి వందనం' అమలు చేయండి

వెంకటగిరి టౌన్, జనవరి 25(ఆంధ్రజ్యోతి): కూటమి ప్రభుత్వం ఎన్నికల హామీల్లో భాగంగా తల్లికి వందనం పథకాన్ని అమలు చేయాలని ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి భగత్ రవి అన్నారు. శనివారం స్థానిక విశ్వోదయ జూనియర్ కళాశాల వద్ద ఈనెల 28న జరిగే ఎస్ఎఫ్ఐ జిల్లా మహాసభల పోస్టర్‌ను ఆవిష్కరించారు. కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ నాయకులు కుమార్, వెంకటేష్, శ్రీహరి, సుదర్శన్, అఖిల్, సురేష్, కార్తీక్ తదితరులు పాల్గొన్నారు.